RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :276 ఆదివారం , ఫిబ్రవరి 01, 2025, పేజీలు -20 వెల :5/-

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

## స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ

## రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

## కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. -మిగతా2లో

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు



నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు

అయినా మీకు విచారించే అధికారం లేదు

ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను

నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు

ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు

జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ

నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం-మిగతా2లో

# శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం 2లో



# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

-గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

-అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత

-మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

2

# గోదావరి పుష్కరాలకు సిద్దం కండి

●పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి

●త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

●దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి

●రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట

●2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వచ్చే సంవత్సరం జరిగే గోదావారి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావారి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై -మిగతా2లో





# కరీంనగర్ మేయర్ సీటు మాదే

## కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం,కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు -మిగతా2లో

# నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

## ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. -మిగతా2లో




# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్

ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం 2

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

-ఇయూతో ఒప్పందంతో దేశానికి మేలు

-అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం

-వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి 2



# ముగిసిన జనజాతర మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్




2

అధునిక టెక్నాలజీతో సమర్థంగా విధులు

రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడి

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

## తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

## రైలుకింద పడి బలవన్మరణం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి - ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు 2

# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

## ఎటిఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు-మిగతా2లో

## శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం

**-మొదటిపేజీ తరువాయి:** శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

**-మొదటిపేజీ తరువాయి:** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

## కరీంనగర్ మేయర్ సీటు మాదే

**-మొదటిపేజీ తరువాయి:** శనివారం,కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన పక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

**-మొదటిపేజీ తరువాయి:** అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959–64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967–69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.ం

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

**-మొదటిపేజీ తరువాయి:** అదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ ఫుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించం దన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు.

## కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

**-మొదటిపేజీ తరువాయి:** అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీసీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.ం

## చర్లపల్లి వద్ద విషాద ఘటన

**-మొదటిపేజీ తరువాయి:** ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్‌పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

**-మొదటిపేజీ తరువాయి:** రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

**-మొదటిపేజీ తరువాయి:** వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం.

# గోదావరి పుష్కరాలకు సిద్దం కండి

**-మొదటిపేజీ తరువాయి:** విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

**-మొదటిపేజీ తరువాయి:** ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు.

## అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

**-మొదటిపేజీ తరువాయి:** ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ÷ూగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు.్గ ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.

# గద్దర్ జయంతి సందర్భంగా తెల్లాపూర్‌లో ఘన నివాళులు

– రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,


జనవరి 31,(తెలంగాణ పత్రిక)

గద్దర్ జయంతి సందర్భంగా ఈరోజు తెల్లాపూర్‌లో కొల్లూరు భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్, ఎంబీసీ ఛైర్మన్ జరిపటి జైపాల్, వెన్నెల సాంస్కృతిక సారధి చైర్మన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు, విప్లవకవి గద్దర్ గారి విప్లవ గీతాలు, దళితబహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర పోరాటాన్ని నాయకులు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. గద్దర్ గారు తన జీవితాన్ని సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల విముక్తికే అంకితం చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, ఈ.రాజు, గడ్డం శ్రీకాంత్, ఎం.రాజు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వేణు, అరవింద్, విష్ణు, పవన్, రాకేశ్, నందు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా, తెల్లాపూర్ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై



గద్దర్ గారికి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు..

# గాంధీ పేరు పై దాడి పేదల హక్కుల పై దొంగ దెబ్బ



– కాంగ్రెస్ కార్మిక సంఘం ఉగ్ర నిరసన

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 31,(తెలంగాణ పత్రిక)

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించాలనే కేంద్ర ప్రభుత్వ కుట్రను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కార్మిక సంఘం ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్నగర్ డివిజన్ ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద ఉగ్ర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిశ చూపిన మహాత్మా గాంధీ పేరును తొలగించాలను కోవడం అంటే పేదల ఉపాధిపై, గ్రామీణ భారతంపై నేరుగా దాడి చేసినట్టే అని మండిపడ్డారు. గాంధీ పేరు లేని ఉపాధి హామీ పథకం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని, ఇది చరిత్రను చెరిపేసే ప్రయత్నమని విమర్శించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.




# పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

– జేఏసీ అధ్యక్షుడు మాధవ రెడ్డి డిమాండ్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 31 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక జీహెచ్ఎంసీ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) అధ్యక్షుడు మాధవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని పీజేఆర్ ఎన్‌క్లేవ్‌తో పాటు మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ, ఆర్‌టీసీ సువర్ణ వ్యాలీ, హెచ్ఎమ్‌టీ, వేదిరి, శిల్ప కాలనీలను కలుపుతూ నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున నిరాహార దీక్షకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన దీక్షకు బీఆర్ఎస్ నేతలు సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు మాధవ రెడ్డి మాట్లాడుతూ, 50 వేలకుపైగా జనాభా ఉన్న ఈ ప్రాంతాన్ని ఒకే డివిజన్ పరిధిలో ఉంచడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల విషయంలో సరైన దృష్టి పడటం లేదని అన్నారు. ప్రజలకు దగ్గరగా పరిపాలన అందించాలంటే, సమస్యలు వేగంగా



పరిష్కరించాలంటే పీజేఆర్ ఎన్‌క్లేవ్‌ను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి నూతన డివిజన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నిరాహార దీక్షలో వివిధ కాలనీల ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ పార్క్ ను వాకింగ్ వాకర్స్ సమాధానం చేయడం జరిగినది

సంగారెడ్డి జనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్.,



సంగారెడ్డి జిల్లా లో చాలా వాకింగ్ పార్కులు మరియు జిమ్ పార్క్ లో ఉన్నాయి కానీ వాటిలో ఏది ఒకటి కూడా పనిచేయడం లేదు ఇలాంటి అప్పుడు మున్సిపల్ ఎలక్షన్ రాంగనే అధికారులు అది చేపిస్తాము అనే భ్రమలో ప్రజలను పిచ్చివారిని చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలు లేనిది ఇప్పుడు ఎలా అయితది సాధ్యం అనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇలాంటి అప్పుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న పార్కు శనివారం విద్యానగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం జరిగింది. వాకర్స్ అసోసియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించారు. వెంకటేశ్వర్లు ,అల్లం రెడ్డి, విప్లవ రెడ్డి, సంగమేశ్వర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులు ఏమున్నాయని వారు ప్రశ్నించారు. వృద్ధాప్యంలో ఉన్నటువంటి మాకే వసతులు చేయలేకపోతే మరి యువకులకు అలాంటప్పుడు వాగ్దానం ఇచ్చినటువంటి ఆ యొక్క పనులను ఏం చేస్తారని వాళ్లు ప్రశ్నించారు. ఏమి చేయలేని ప్రభుత్వాలు ఎందుకు తోక ముడుచుకొని ఇంట్లో పండుకోవాలని సంగమేశ్వర్ తెలిపారు. ఇలాంటి అప్పుడు ఉన్నటువంటి సంగారెడ్డిలో పార్కులను క్లియర్ గా చేసి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు కూడా నిద్రమత్తులో ఉన్నారు. పార్కులు ఎన్ని ఉన్నాయో తెలియకుండా ఏ పార్కు ఏం చేయాలో తెలియకుండా ఉన్నారని తెలపడం జరిగినది. ఐదు సంవత్సరాల నుంచి. 28వ వార్డు వాకింగ్ ట్రక్ మరియు పిల్లలు ఆడుకునే ట్రక్కులను అలాగే స్త్రీలు పురుషులు పొద్దున్నే వాకింగ్ చేస్తారు కాబట్టి వాటికి ఏమీ లేక పోతున్నారని తెలియజేశారు. మున్సిపల్ అధికారులకు కమిషనర్కు అడుగుతే మీ యొక్క పార్కు మా పరిధిలో లేదు అని చెప్పడం సమాధానం. అన్ని పార్కులు ఉన్న పార్కు లేదని చెప్పడం సమాధానం కాదని అలాంటప్పుడు వారు సరిదిద్దుకొని పార్కుల పండ్లు చేపట్టే విధానంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కూడు అయిపోయిన తర్వాత కూడా అన్ని పార్లర్ చూసి చేయాలని కోరడం జరిగినది. అవార్డులు తీసుకోవడంలో ముందుంటారు కానీ పనిచేయడంలో వెనుక అందులో ఉంటారు. ఏమి పనులు చేయకుండా బెస్ట్ అవార్డు మున్సిపల్ కమిషనర్ కు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వము ప్రజలు కలిసి పనిచేయడమే ప్రభుత్వ యొక్క లక్ష్యమని ఇలాంటి అప్పుడు ప్రజలు చెప్పిన మాటలను బట్టి ఆ ఏరియాను బట్టి ఆ ఏరియా కౌన్సిలర్ మాట్లాడి పనులు చేయించుకోవాలని ప్రజలు సూచించారు. ఎన్నికల ముందు అన్ని చేపిస్తామని చెప్పి ఎన్నికలు అయిపోయాక ఇదివరకు కూడా రోడ్డు వేయలేదని తెలపడం జరిగినది.

## డిప్యూటీ తహసీల్దార్ నియామకం ఎప్పుడో?



ఇల్లంతకుంట, జనవరి 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు గత ఆరు నెలలుగా ఖాళీగానే ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటివరకు నియామకం చేపట్టకపోవడంపై మండల వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు., ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు ఇతర రెవెన్యూ పనులు అధికంగా ఉండటంతో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండటంతో కార్యాలయం లోని పనులన్నీ ఎమ్మార్వోపై పని భారంగా పడుతుంది. పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే డిప్యూటీ తహసీల్దార్ పోస్టును భర్తీ చేయాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## చండూరు కాంగ్రెస్ కు భారీ షాక్



చండూర్ తెలంగాణ పత్రిక 31

చండూరు మున్సిపాలిటీ ఏడో వార్డు లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాంధారి రవి గౌరవమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఆయనతోపాటు పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు




తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 31

డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం వివిధ హోదాలో పనిచేసే నేడు విరమణ చేస్తున్న నాగభూషణంని నేడు దమ్మపేట బ్యాంకు నందు శాలువాతో సత్కరించి వీడ్కోలు తెలిపిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు వైస్ యంపిపి దారా మల్లికార్జున్ రావు పసుమర్తి రాంభద్రం బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఇవో అవార్డు గ్రహీతకు క్లాస్‌మేట్స్ ఘన సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారిగా పనిచేస్తున్న గాలిపెల్లి కృష్ణ హరి ఉత్తమ ఎంఈఓ అవార్డు గెలుచుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. శనివారం ఆయన క్లాస్‌మేట్స్ కొందరు కలిసి ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 1982–83 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ క్లాస్‌మేట్ కృష్ణ హరి ఉత్తమ ఎంఈఓ అవార్డు గెలుచుకోవడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బండారి బాల్రెడ్డి, రావుల లింగారెడ్డిలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీగాద అశోక్, బచ్చు ఆంజనేయులు, గుప్తా, రాపల్లి దేవంతం ముదులాకర్, అమర్ నాథ్, చల్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొని కృష్ణ హరిని అభినందించారు.

## సంగారెడ్డిలో ఫిబ్రవరి 1 నుంచి పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ



సంగారెడ్డి జనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి 28 తేదీ వరకు పోలీస్ యాక్ట్ 30,30 (ఏ) అమల్లో ఉంటుందని ఎస్పీ పరతోష్ పంకాజ్ శనివారం తెలిపారు. జిల్లాలో ర్యాలీలు,సభలు, సమావేశాలు నిర్వహించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. నిబంధనలను ఒల్లంగిం చిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆంక్షలు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అమలు చేయబడతాయని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు.

## బెల్లాల్ లో తపాల శాఖ కార్యాలయం ఏర్పాటుకి కై జీ పి పాలకవర్గ తీర్మానం.




తెలంగాణ పత్రిక జనవరి 31: బోధన్ మండలం:

బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలోని ప్రభుత్వ ఆసరా పెన్షన్లు తీసుకునే వృద్ధులు వికలాంగుల కు ఎదురవుతున్న. ఇబ్బందులను గ్రామ సర్పంచ్ రామావత్ రాజు దృష్టిలో పెట్టుకుని తపాలా సేవల సమస్య పరిష్కరిం చేందుకు. ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యంగా వృద్ధుల వికలాంగుల కు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారానికి గ్రామంలోని తపాలా కార్యాలయ ఏర్పాటుకు జిల్లా తపాలా శాఖ అధికారి అయినా సూపరింటెండెంట్ కి పంచాయితీ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేసినారు. స్థానికంగా నివసించే వృద్ధులు వికలాంగులు తమ గ్రామంలోనే. ప్రభుత్వ పెన్షన్ తీసుకునే విధంగా శాశ్వత తపాలా కార్యాలయా ఏర్పాటు సౌకర్యం కల్పించాలని కోరినారు. అదేవిధంగా పెన్షన్స్ పంపిణీకి ఇతర సేవలకోసం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ని నియమించాలని విన్నవించారు. జిల్లా తపాలా అధికారి గ్రామస్తుల కష్టాలను గుర్తించి ఉన్నతా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామ సర్పంచ్ కు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక చిత్తశుద్ధి ఉండటం వలన స్థానిక ప్రజలు సర్పంచ్ రమావత్ రాజుకు హర్షం వ్యక్తం చేశారు.

## మండపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్పుల స్వరూప తిరుపతి రెడ్డి మండపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత నళిని కాంత్, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు కొండ భరత్ లను ఆలయ కమిటీ చైర్మన్, మండపల్లి గ్రామ సర్పంచ్ సాగర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో గడ్డం రచన చోటు కూడా పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



తెలంగాణ పత్రిక జనవరి 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇక పై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు డి. రామయ్య (ఎస్సై), ఏ.గోపి (ఏఆర్ఎస్సై), ఏస్కె యాకుబ్ పాషా (ఏఆర్ఎస్సై)పి.శాంతారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్) జి. వెంకన్న (హోంగార్డ్ పి ల్ సి )ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సుశీల్ సింగ్ , ఆర్ ఐ శ్రీశైలం,నాగుల్ మీరా పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు,అర్సిర్సి లక్ష్మణరావు ఖమ్మం జిల్లా హోం గార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, సభ్యులు సీహెచ్ నాగరాజు తదితలు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'.. మావి చేతల పనులు!

- పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
- కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
- ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు





తెలంగాణ పత్రిక జనవరి 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏదులాపురం మున్సిపాలిటీ : "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు. అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు. చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ₹500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్ర స్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏదులా పురానికి కొత్త హంగులు ఏదులాపురం మున్సిపాలిటీ ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్ కు నోటీసులు మాజీ ఎంపీ నామ

- కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు మాజీ ఎంపీ నామ
- మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు :మాజీ ఎంపీ నామ



తెలంగాణ పత్రిక జనవరి 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# ఉద్యోగ జీవితం లో పదవి విరమణ సహజం

- హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి,జనవరి 30 (తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పోలీస్ స్టేషన్లో డ్యూటీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రాంచంద్రారెడ్డి గారు పోలీస్ కానిస్టేబుల్‌గా జిల్లా పోలీస్ శాఖలో నియమితులై, గడిచిన 39 సంవత్సరాలుగా వివిధ పోలీస్ స్టేషన్లలో సాధారణ విధులతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. తనకు కేటాయించిన ప్రతి విధిని నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ, సర్వీస్ కాలమంతా ఏ చిన్న రిమార్క్ లేకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాంచంద్రా రెడ్డి గారు పోలీస్ శాఖకు అందించిన సేవలు అమూల్యమైనవని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే పోలీస్ శాఖ తరపున ఆయనకు మరియు ఆయన కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డీపీఓ సిబ్బంది, రాంచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం దుర్మార్గం

- 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాడండి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకల జంగయ్య
- కార్మిక సమ్మెకు సిపిఐ మద్దతు

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 31 తెలంగాణ పత్రిక.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం తెగించి పోరాటం చెయ్యాలని, పోరాటానికి సిపిఐ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య తెలిపారు. శనివారం నాడు శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ ఎస్ మల్లేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు రంగారెడ్డి.సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరిలతో కలిసి.ఆయన పోస్టర్ ను. విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడే సాధించుకున్న చట్టాలను నేటి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్తు చట్టాలను తక్షణమే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశాడు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పేరుతో మార్చి ఆ పథకాన్ని నీరు కార్చాలని చూడడం బాధాకరమని ఆయన మండిపడ్డారు



ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలుకోవడం లేదని పనిగంటలు సక్రమంగా అమలు చేయకుండా కార్మికులను ఉద్యోగులను వేధిస్తున్న పరిశ్రమ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న తుక్కుగూడ లో జరిగే కార్మిక సదస్సును విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పోస్టర్స్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రాజు. మున్సిపల్ రంగం జిల్లా అధ్యక్షుడు సక్రు.నాయక్. స్వామి.జిల్లా సమితి సభ్యులు ప్రవీణ్ కుమార్ గౌడ్ కొండల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్‌లో మినీ మేడారం సమ్మక్కసారక్క జాతర అంగరంగ వైభవంగా ముగిసింది

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 31 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలో మినీ మేడారంగా పేరుగాంచిన సమ్మక్కసారక్క మహా జాతర రోజులు పాటు కన్నుల పండుగగా నిర్వహించి అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ జాతరలో మునుపెన్నడూ లేని విధంగా హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా నిర్వాహకులు సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను గద్దెలపైకి తీసుకువచ్చారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపై కొలువుతీరడంతో అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు, నైవేద్యాలు సమర్పిస్తూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. గత 20 సంవత్సరాలలో తొలిసారిగా ఈ ఏడాది ఇంత పెద్ద ఎత్తున భక్తులు హాజరవ్వడం ఎంతో ఆనందంగా ఉందని జాతర అధ్యక్షులు నీలం బిక్షపతి తెలిపారు. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న అమీన్పూర్‌లో మినీ మేడారం సమ్మక్కసారక్క జాతర నిర్వహించబడటం వల్ల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తాగునీరు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లను పోలీస్ శాఖ, జిహెచ్ఎంసి



శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించారు. భవిష్యత్తులో ఈ మహా జాతరను మరింత వైభవోపేతంగా, భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే విధంగా నిర్వహిస్తామని నీలం బిక్షపతి తెలిపారు. భక్తులు, నిర్వాహకులు, అధికారుల సమన్వయంతో జాతర విజయ వంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.

## ఏఎస్ఐ శ్రీనివాసులు పదవీ విరమణ పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఘన సన్మానం

- పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి

వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 31:

పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం అనేది ఎన్నో త్యాగాలు, కష్టాలతో కూడుకున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఏఎస్ఐ శ్రీనివాసులు నిజాయితీతో, అంకితభావం తో సేవలందించారని కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో




పోలీస్ సిబ్బంది పాల్గొని, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన నీలోజిపల్లి అనుముల భాస్కర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి, గ్రామ సర్పంచ్ చేతులమీదుగా తెలంగాణ పత్రిక, క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ,తెలంగాణ పత్రిక, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, నిజాయితీగా వార్తలను అందిస్తోందని ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన సమాచారం సకాలంలో చేరేలా తెలంగాణ పత్రిక, కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ రమేష్ రెడ్డి,మండల రిపోర్టర్ మహేష్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 31

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి శనివారం తో పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్సై,ఒక ఏఆర్ఎస్సై ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.43 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్ ను,41 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణ లు శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన



అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట శ్రీ చైతన్య స్కూల్ సమీపంల రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ గ్రామానికి చెందిన చాట్ల సాయికుమార్ ద్విచక్ర వాహనంపై వెంకటాపూర్ నుండి మాచారెడ్డి కి తన భార్య పిల్లలను తీసుకురావడానికి బయలుదేరగా తనతో అదే గ్రామానికి చెందిన గొట్టే శశిధర్ (25) ఎల్లారెడ్డిపేటలో బ్యాంకు పనిమీద చాట్ల సాయికుమార్ పల్సర్ బైక్ మీద లిఫ్ట్ అడగడంతో ఇద్దరు కలిసి వెంకటాపూర్ నుండి బయలు దేరారు, ఎల్లారెడ్డిపేట లోని శ్రీ చైతన్య స్కూల్ సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రహదారి వద్ద వెనుక నుంచి వస్తున్న షిఫ్ట్ డిజైర్ గల కారు వెనుక నుంచి గుద్దడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి, వెంటనే పోలీసులు అక్కడి చేరుకొని ఇద్దరినీ స్థానిక ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు.

## కోదాడ యూనిట్ కార్యాలయం మరమ్మతు పనులను పరిశీలన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డా.ఎం. వాణి.



కోదాడ : జనవరి 31(తెలంగాణ పత్రిక).

కోదాడ యూనిట్ కార్యాలయానికి గుడిబండలో కేటాయించిన స్థలంలో ఉన్న పాత భవనానికి చేపడుతున్న మరమ్మతు పనులను డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డా.ఎం.వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా పాత భవనాన్ని కార్యాలయ వినియోగానికి అనుకూలంగా మార్చేందుకు చేపడుతున్న మరమ్మతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పర్యటన సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ, గుడిబండలోని కోదాడ యూనిట్ కార్యాలయంకు కేటాయించిన పాత భవనంలో జరుగుతున్న మరమ్మతు పనులు కార్యాలయం గదుల ఏర్పాటు, వాహన తనిఖీకి అవసరమైన సదుపాయాల గురించి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## రగుడు చెక్ పోస్ట్ వద్ద భారీ వెండి సీజ్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మండలం రగుడువద్ద ఉన్న ఎస్ఎస్‌టి బృందం చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా, టిఎస్ 08ఎఫ్ఎస్ 6726 గల కారును ఆపి తనిఖీ చేయగా, భారీగా 2.3 కేజీల వెండి లభించింది. దీని విలువ దాదాపు 10 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. ఎన్నికల నియమావళి ప్రకారం, చట్టపరమైన విధానాలను అనుసరించి, మధ్యవర్తుల పంచనామా, సాక్షుల సమక్షంలో ఎస్ఎస్టి బృందం వెండిని స్వాధీనం చేసుకుంది.

## ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమం.

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 31, తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అత్తాపూర్ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య ఆదేశాల మేరకు డిపిఓ స్వాతి ఆధ్వర్యంలో ఆర్పీలు, సిబ్బందితో కలిసి వారాంతపు మార్కెట్లలో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్లలో పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం పై డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య గత నెల రోజులుగా ఆదేశాలు జారీ చేస్తూ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారస్తులు వినియోగదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ క్లాత్ బాగ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. వారపు మార్కెట్లలో ప్లాస్టిక్ సంచుల వినియోగం కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నిబంధనలు ఉలగించిన వారిపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. మార్కెట్ ముగిసిన అనంతరం వ్యాపారులు తమ దుకాణాలు పరిసరాలు రహదారులను తప్పనిసరిగా శుభ్రంగా ఉంచి చెత్తను నిర్దేశిత చెత్త సేకరణ కేంద్రాల్లో మాత్రమే వేయాలని స్పష్టం చేశారు.ఈ చర్యల వల్ల కొంత మార్పు కనిపిస్తున్నదని ఇది 100శాంతం అమలు కావాలని డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య సూచించారు. అత్తాపూర్ సర్కిల్ పరిశుభ్రంగా ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు ప్రజలు వ్యాపారు లు అధికారులు అందరు సహకరించాలని కోరారు.

## రేగురి లక్ష్మణ్, కృష్ణ ప్రసాద్ ని సన్మానించిన హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక

రేగూరి లక్ష్మణ్ కృష్ణ ప్రసాద్ ని హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారిని శాలువాతో సన్మానించి శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం నూ అందజేశారు ఈ సందర్భంగా రేగూరి లక్ష్మణ్, కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ హరిహర చారిటబుల్ ట్రస్ట్ కూ ఎల్ల వేళల మా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలని ఉన్నవారు మా ట్రస్టులో చేరి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించవచ్చని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## బీఎస్పీ బిఫారం అందుకున్న కురిమెళ్ల శంకర్

**– 25వ జనరల్ డివిజన్‌లో భారీ మెజార్టీతో గెలిపించాలి: బీఎస్పీ నేతల పిలుపు**

కొత్తగూడెం: 31 జనవరి( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా 25వ జనరల్ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కురిమెళ్ల శంకర్‌కు పార్టీ అధికారిక బిఫారం అందజేశారు. బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ కదిరే కృష్ణ చేతుల మీదుగా కురిమెళ్ల శంకర్ బిఫారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ పూలే తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో జరుగుతున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 25వ జనరల్ డివిజన్ నుంచి కురిమెళ్ల శంకరయ్యను భారీ మెజార్టీతో గెలిపించి బీఎస్పీ బలాన్ని చాటాలని ప్రజలను కోరారు. బహుజనుల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీగా బీఎస్పీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని, కురిమెళ్ల శంకర్ విజయం ద్వారా కార్పొరేషన్‌లో బహుజన స్వరం మరింత బలపడుతుందని వారు తెలిపారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ గారినీ కలసిన ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి అనితకృష్ణసాగర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)31/01/26

గ్రామంలో రేషన్ బియ్యం తీసుకోడానికి ఇబ్బంది ఉందని ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న కొందరు నాహెచ్ 44 హైవే దాటాలంటే ఇబ్బంది ఉందని గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురాగా, తక్షణమే నేడు సర్పంచ్ గారు మరియు గ్రామపెద్దలు కలసి కలెక్టర్ గారికీ వినతి పత్రం అందజేయడం జరిగింది... కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి రెండు చోట్ల వేసే విధంగా ఆర్డర్స్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి అనితకృష్ణసాగర్ ,మాజీ ఉప సర్పంచ్ శ్రీమతి పద్మ వెంకటన్న, గ్రామ పెద్దలు రాగన్న డి.రాముడు, సి.రాముడు, ధర్మారెడ్డి, దశరథం సాగర్, బోరెల్లి కృష్ణ, ముష్టి కృష్ణ, డి.రాజేష్, నరేష్, అనిల్, శివ, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



ముధోల్:31జనవరి(తెలంగాణ పత్రిక)

విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలందిం చిన ముధోల్ సబ్ స్టేషన్ ఏఈ శ్రీకాంత్ కు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును పొందారు. దీంతో శని వారం మండల కేంద్రమైన ముధోల్ సబ్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఏఈ శ్రీకాంత్ ను ఘనంగా శాలువా తో సన్మానించి మిఠాయిలను తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,అజీజ్, పతంగి కిషన్, పోతరెడ్డి, జమీల్, పల్లె నాగేష్ తోపాటు తదితరులు ఉన్నారు

## పదవీ విరమణ పొందుతున్న జిఎం(ఫైనాన్స్) ఎం .సుబ్బారావు కి ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 31



శనివారం పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావు ని శనివారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ఐ&పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావుకి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ సుమారు 37 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో ఎం.సుబ్బారావు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, ఫైనాన్స్ విభాగంలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు ఈ కార్యక్రమములో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావుతో పాటు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే. సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్&పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ& ఆర్సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం (ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్పి) పి.ఎలిషా, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐ&పిఎం)సిహెచ్.శ్రీహరి,జిఎం(ట్రాన్స్పోర్ట్)ఎం.రామనాధం,జిఎం (ఈ& ఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జిఎం(పి&పి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలంలో వ్యాపార సముదాయాలకు శ్రీకారం





తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 31)

దమ్మపేట మండల కేంద్రంలో గల మర్రి భక్తాంజనేయ స్వామి గుడి పక్కన గల గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో వ్యాపార సముదాయాలకు అవకాశం కల్పించాలని ఇటీవల జరిగిన దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం పొందిన తదనంతరం శనివారం ఉదయం నుండి జెసిబితో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇట్టి పంచాయతీకి చెందిన స్థలంలో ఇంజనీర్ ప్లాన్ ప్రకారం నిర్దేశిత స్థలము కేటాయించి వ్యాపారస్తులు వారి స్వంత ఖర్చుతో కట్టుకునే విధంగా అద్దెకు ఇస్తామని, మరియు ఇట్టి స్థలం కావాల్సిన వాళ్లకు పంచాయతీ వారు నియమ నిబంధనలతో కూడిన అగ్రిమెంట్ చేసుకుంటాము అన్నారు. తద్వారా పంచాయతీకి నిధులు సమకూరి గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని తెలియజేశారు. అద్దెకి స్థలము కావలసిన వారు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దాసరోజు సరిత రామారావు, గ్రామస్తులు మాడా లక్ష్మీనారాయణ, గట్ల సర్వేశ్వరరావు, పెరుమళ్ళ కృష్ణ, పసుమర్తి పుల్లారావు, సుంకిపాక ధర్మ, గట్ల నాగరాజు, గొల్లపల్లి రామ కోటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో క్రికెట్ (సిపిఎల్) మ్యాచ్

కొడిమ్యాల, జనవరి 31.(తెలంగాణ పత్రిక, ప్రతినిధి).



కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సిపిల్ (కాలేజ్ ప్రీమ్ లీగ్) క్రికెట్ మ్యాచ్ స్థానిక జెడ్పి హెచ్ ఎస్ హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ కె వేణు మాట్లాడుతూ, కళాశాల స్పోర్ట్స్ డే నిర్వహించడం కోసం విద్యార్థులచే, క్రీడలు ఆడించడం జరుగుతుంది. అందులో భాగంగా మొదటగా క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో కళాశాల విద్యార్థులు 5 గ్రూపులుగా విభజన చేసి, క్రీడాకారుల మధ్య పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, స్పోర్ట్స్ లో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన కళాశాల ప్రిన్సిపల్ కె వేణును, స్పోర్ట్స్ ఇంచార్జ్ లెక్చరర్ బి.భాస్కర్ ను, కళాశాల సీనియర్ అధ్యాపకులు చెలిమల జయపాల్ రెడ్డిని అభినందించారు. ఇలా సిపిల్ మ్యాచ్ నిర్వహించడం విద్యార్థులకు చాలా ప్రోత్సాహాన్ని కల్పించినట్టు అవుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆధ్యాపకులు తిరుపతి, నర్సయ్య, శ్యాం కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పావురాల ఫీడింగ్ మానండి ప్రజల ఆరోగ్యం కాపాడండి

తెలంగాణ పత్రిక, నిజాంపేట:



జంతు ప్రేమ అనేది పశుపక్షాదుల పట్ల దయ, కరుణ చూపించడమే తప్ప ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ ప్రజలలో మార్పు రావడం లేదని స్థానిక నాయకులు బిక్షపతి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పావురాలకు బహిరంగ ప్రదేశాల్లో ఫీడింగ్ చేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని డాక్టర్లు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ కొంతమంది తమ ప్రవర్తన మార్చుకోవడం లేదన్నారు. పావురాల రెక్కలు, విసర్జన ద్వారా శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, లంగ్ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్ వంటి పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు స్పష్టంగా చెబుతు న్నారని అన్నారు. దీనిపై ఇప్పటికే హెల్త్ డిపార్ట్‌మెంట్ పలు మార్లు అవగాహన కార్యక్రమాలు, ఆదేశాలు జారీ చేసినా, కొందరు అవి పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నిజాంపేట సర్కిల్ పరిధిలోని గోశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కొంతమంది కావాలనే పావురాల ఫీడింగ్ కేంద్రంగా మార్చడం వల్ల, అక్కడికి పెద్ద సంఖ్యలో ప్రజలు చేరి ఫీడింగ్ చేయడంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా బాధితులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని సమాచారం. హిందూ సనాతన ధర్మంలో గోమాతకు విశేష ప్రాధాన్యం ఉన్నప్పటికీ, పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో కొంతమంది గోమాతను నిర్లక్ష్యం చేస్తూ, పావురాల ఫీడింగ్ పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కుక్కను కూడా భైరవునిగా పూజించే సంప్రదాయం ఉన్నా, గోమాతను విస్మరించడం సరైన దృక్పథం కాదని ఆధ్యాత్మికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బహిరంగ ప్రదేశాల్లో పావురాల ఫీడింగ్‌ను పూర్తిగా నిషేధించాలి, గోశాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, జంతు ప్రేమ ఆరోగ్యానికి హానికరం కాకూడదని ప్రజలు కోరుతున్నారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

**- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 31 తెలంగాణ పత్రిక**

బిహెచ్ఇఎల్ చౌరస్తా నుండి రుద్రారం గణేష్ గడ్డ మీదుగా సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా కొనసాగుతున్నాయని.. సర్వీస్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చి.. ప్రధాన రహదారి పనులను చేపట్టాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి సంస్థ అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామచంద్రా పురం, పటాన్చెరు, ముత్తంగి ప్రాంతాలలో రహదారి విస్తరణ పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్లు అసంపూర్తిగా ఉండటం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు వాహనదారులు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వైపు నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్న పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ఆయన ప్రశ్నించారు. రాబోయే నెల రోజుల్లో గా సర్వీస్



రోడ్లు పూర్తి చేయాలని లేని పక్షంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రహదారుల నిర్మాణ సమయంలో ప్రభుత్వ శాఖలతో ఇబ్బందులు ఎదురైతే సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణను ఆదేశించారు.

# అవార్డు గ్రహీత మల్లేశం ను సన్మానించిన సర్పంచ్ అర్చన

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ అర్చన మాట్లాడుతూ బొంగు మల్లేశం యాదవ్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం తమ గ్రామానికి గర్వకారణమని అన్నారు యువ రైతు మల్లేశం ఆర్ఎంపిగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ,గత కొంతకాలంగా సేంద్రియ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని, ఇంతకు ముందు హైదరాబాద్‌లో మహానంది అవార్డు తో పాటు, ఇటీవల వరంగల్ వేదికగా ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇంకా మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డ్ సభ్యులు కర్రోళ్ల జ్యోతి గుండెల్లి చంద్రయ్య భత్తిని రాజశేఖర్ ఓరగంటి ఎల్లయ్య పొడాల బాలలక్ష్మి గెరిగంటి మానస గుండెల శిరీష గుండెల్లి కళ్యాణ్ కుమార్ నిమ్మల రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు



పురం రాజేశ్వరరావు నాయకులు రాజబోయిన ఆంజనేయులు బాలనర్సు మహేందర్ కారోబార్ భాస్కర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ చర్చ్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం

**- ముఖ్యఅతిథిగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**

**- రాష్ట్ర ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అందజేత**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 31 తెలంగాణ పత్రిక**

హబ్సిగూడ డివిజన్ చర్చి అసోసియేషన్ పాస్టర్లు ఆధ్వర్యంలో హబ్సిగూడా సి ఎస్ ఐ చర్చి లోనూతన సంవత్సరం & క్రిస్మస్ పండుగ వేడుకలో హబ్సి గూడాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయలు అందించిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడా విధీ 8 లో సి.ఎస్.ఐ చర్చ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది



శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు వారితో పాటు హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ డివిజన్ ప్రధాన- కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా) ఎస్ సి సెల్ సోలమన్ బాబు హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



వాసునాయక్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న డివిజన్ నాయకులు జావిద్ చర్చి అసోసియేషన్ చర్చ్ ఫాథర్ జితేందర్ పాస్టర్ పన్నీర్అవినోద్ కుమార్ కుమార్ డివిజన్ కార్యదర్శి సుమన్ నాయక్ శివ క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలస్థాయి సీఎంకప్ క్రీడోత్సవాలు

**తెలంగాణ పత్రిక (జనవరి 31) కొడకండ్ల:**

మండలస్థాయి సీఎంకప్ క్రీడోత్సవాలు మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా జరిగాయి. మండల అభివృద్ధి అధికారి నాగశేషాద్రి సూరి ఛైర్మన్ గా, ఎంఈవో గ్రేస్ కేజీయారాణి కన్వీనర్ గా వ్యవహరించగా కొడకండ్ల, ఏడునూతుల క్లస్టర్ల పరిధిలోని విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దాత స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ విజేతలకు బహుమతులను స్వంత ఖర్చుతో అందజేశారు. స్థానిక వ్యాపారవేత్త నర్మెట ఉపేందర్, ఎన్.సాయికృష్ణ క్రీడాకారుల కు భోజన సదుపాయాలు కలుగజేశారు. ఈ సందర్భంగా దూలం మమత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి ఈ సీఎం కప్ గొప్ప వేదిక అన్నారు. క్రీడాకారులంతా చక్కగా రాణించి జిల్లా, రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు జ్ఞానానందం, అనిల్, బాలాజీ,



ఉపాధ్యాయులు సుధాకర్, రజిత, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన వర్ధవెల్లి సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామ సర్పంచ్ చేతులమీదుగా తెలంగాణ పత్రిక, క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ,తెలంగాణ పత్రిక, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, నిజాయితీగా వార్తలను అందిస్తోందని ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన సమాచారం సకాలంలో చేరేలా తెలంగాణ పత్రిక, కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ రమేష్ రెడ్డి,మండల రిపోర్టర్ మహేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరానగర్ కాలనిలో రేషన్ షాప్ కొరకు తహసీల్దార్ కి వినతి పత్రం.

**- సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి.**



**కొడిమ్యాల, జనవరి 31.(తెలంగాణ పత్రిక, ప్రతినిధి).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ఇందిరనగర్ కాలనీ లో దాదాపు 100 కు పైగా రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా, ప్రతి నెల రేషన్ బియ్యం తీసుకోవడానికి గ్రామంలోకి వచ్చి తీసుకెళ్లాడానికి ఇబ్బందికరంగా ఉన్న లబ్ధిదారుల పరిస్థితిని గమనించి, ముఖ్యంగా వృద్ధులకు, ఒంటరి మహిళలకు బియ్యం తెచ్చుకోవడం చాలా కష్టంగా ఉంది కాబట్టి ఇందిరానగర్ కాలనిలోని ప్రజలకు అనుకూలంగా ఉండటానికి, రేషన్ పంచడం కొరకు నూతనంగా రేషన్ షాప్ ను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి స్థానిక తహసీల్దార్ కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. వచ్చే నెల నుండి ఇందిరనగర్ కాలనిలో బియ్యం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తహసీల్దార్ కిరణ్ తెలిపారు.

## ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర

**- చివరి రోజు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**



**ముధోల్: 31 జనవరి (తెలంగాణ పత్రిక)**

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండా గ్రామంలో గత మూడు రోజుల నుండి సమ్మక్క సారలమ్మల జాతర ఎంతో వైభవంగా కొనసాగుతుంది. దీంతో శనివారం జాతర చివరి రోజు కావడంతో మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి కాకుండా నిజామాబాద్, పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క సారలమ్మలను బెల్లం , కోళ్లు, మేకలతో దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా సమ్మక్క- సారలమ్మలకు దేవాదాయ స్థాప కులు రేణుక మ్మ ప్రత్యేక పూజలను చేశా రు. భక్తులు కోరిన కోరికలను తీర్చే కొంగుబంగారం సమ్మక్క-సారలమ్మలని భక్తుల నమ్మకం. అదే.విధంగా బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ రాథోడ్ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సమ్మక్క -సారలమ్మ తిరిగి వనంలోకి ప్రవేశం వెళ్లారు.

## రంగాపూర్‌లో విద్యుత్ సమస్యల పై అధికారుల తనిఖీ

**- ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యుత్ శాఖ అధికారులు**



**వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 31:**

పెబ్బేరు మండలం, రంగాపూర్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని గ్రామంలోని విద్యుత్ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్రామంలో విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీధి లైట్లు పనిచేయకపోవడం, ట్రాన్స్ఫార్మర్లు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, (ఎస్ఈ) వి.తిరుపతయ్య, (డిఈ) శ్రీనివాస్, (ఏడీఈ) శివశంకర్ రెడ్డి, (ఎఈ) కిరణ్ కుమార్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ వాల్య నాయక్, లైన్‌మెన్స్ రామ్ చందర్, పరుశురాం, శివశంకర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గ్రామస్తులు పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## ముష్టిబండ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం సైడ్ కాలువల మరమ్మత్తులకు శ్రీకారం



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 31

ముష్టిబండ గ్రామం, రామాలయం బజార్‌లో ఈరోజు పారిశుధ్య కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి సిద్ధిన రాధా చలపతిరావు , ఉప సర్పంచ్ శ్రీ కూకలకుంట కోనేశ్వరావు సైడ్ కాలువల మరమ్మత్తు పనులను ప్రారంభించి పర్యవేక్షించారు. గ్రామంలో వర్షపు నీరు సరిగా వెళ్లేలా, పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జె.పి. , జె. ప్రశాంత్ , సిద్ధిన చలపతిరావు, జె. శ్రీనివాస్ రావు , నందమూరి నాగు , పంచాయతీ కార్యదర్శి దుర్గారావు , పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు చూపుతున్న చొరవను గ్రామస్తులు అభినందించారు.

## బ్లాక్ గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలి



తెలంగాణ పత్రిక జనవరి 31

సిరుసనగండ్ల గ్రామంలో 182సర్వే నంబర్‌లో జరుగుతున్న బ్లాక్ గ్రానైట్ తవ్వకాలు వెంటనే ఆపివేయాలని గ్రామ రైతులు యువకులు అడ్డుకున్నారు. గతంలోనే ఈ పనులు ఆపాలని చాలాసార్లు అందరి అధికారులను కలిసిన ఉపయోగం లేకపోయిందని రైతులు వాపోయారు. ఇప్పటికీ 4 5 సార్లు పని జరగకుండా రైతులు ఆ మిషన్లను పంపించడం జరిగింది అయినా సరే పనులు చేస్తున్నారు వీటిని అందరు ఖండించాలని రైతులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రయ్య బుచయ్య వెంకటయ్య కృష్ణయ్య మొగులయ్య రామయ్య శ్రీను మల్లేష్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గ్యార వెంకట్ యువ నాయకులు పెద్దిరాజు శ్రీను రమేష్ సురేష్ విష్ణు రవితేజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో వైష్ణవి మాత దర్శనం కోసం

- హైదరాబాద్ నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర



కామారెడ్డి జనవరి 31, ( తెలంగాణ పత్రిక టౌన్ )

ఆదర్శ్ అనే భక్తుడు కాశ్మీర్ లో ఉన్న వైష్ణవి మాత దర్శనం కోసం దాదాపు రెండు వేల కిలోమీటర్లు పైన పాదయాత్ర చేయడానికి హైదరాబాద్ నుండి జనవరి 26 బయలుదేరడం జనవరి 31వ తేదీ కామారెడ్డిలో ప్రభ న్యూస్ రిపోర్టర్ రాజుతో కలవడం జరిగింది ఆదర్శ్ మాట్లాడుతూ కాశ్మీర్లో ఉన్న వైష్ణవి దేవి దర్శనానికి పాదయాత్ర చేస్తున్నానని జనవరి 26 మొదలు పెట్టానని దాదాపు రెండు మూడు నెలలు ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలియజేస్తూ జై మాతాజీ అమ్మ దయవు ఉండాలని కోరుకున్నారు భారత దేశంలో ఉన్న ప్రజలు ఆదర్శ్ తన భక్తితో గమ్యం చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం .

## వృద్ధులకు పెన్షన్ సౌకర్యం కల్పించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్

తెలంగాణ దినపత్రిక జనవరి 31: వర్ని మండలం:



వర్ని మండలం గ్రామ పరిధిలో ఉన్న కోటయ్య క్యాంప్ వృద్ధులు వికలాంగులు ప్రభుత్వ ఆసరా పెన్షన్లు తీసుకున్నటకు ప్రతినెల ఒక కిలో మీటర్ల దూరానికి వర్ని గ్రామ పంచాయతీకి వెళ్లాల్సి వస్తుంది. ఈ విధంగా కోటయ్య క్యాంప్ వృద్ధులు వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చడానికి నూతన పాలకవర్గం వర్ని గ్రామ సర్పంచ్ కనకదుర్గ రవి, ఉప సర్పంచ్ రెడ్డి శ్రీరాములు, ప్రత్యేక చొరవ తీసుకొని కోటయ్య క్యాంప్ లో నివసించే వృద్ధులు వికలాంగులు తమ ప్రాంతంలో కమిటీ హాల్ నందు ప్రభుత్వ ఆసరా పెన్షన్ తీసుకునే విధంగా సౌకర్యం కల్పించారు. ఈ సేవలను కల్పించడం పట్ల కోటయ్య క్యాంప్ ప్రజలు వర్ని సర్పంచ్ కనకదుర్గ రవి,కి ఉప సర్పంచ్ రెడ్డి శ్రీరాములు కు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సింగితం బ్రాంచ్ వారు రాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాసిత కార్యక్రమం

(తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: జనవరి31:న్యూస్)



తెలంగాణ గ్రామీణ బ్యాంకు సింగీతం బ్రాంచ్ వారి సౌజన్యం తో,రాయిపల్లి గ్రామ సర్పంచ్ కాశీ బసవరాజ్ పాటిల్ గారి ఆద్వర్యంలో రాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాసిత అవగాహనపై కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై మరియు పొదుపులపై మెజీషియన్ ఎం. తేజ కుమార్, డప్పు ప్లేయర్ ఎం. వేణు గ్రామస్తులకు, మహిళలకు,మరియు రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ మాట్లాడుతూ, రైతులు సకాలంలో బ్యాంకులో అప్పులు రినీవల్ చేసుకొవాలని, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకోని బ్యాంకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని గ్రామస్తులకు, సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్యస్ పార్టీ గ్రామ అద్యక్షులు కాశీ రత్నప్ప పటేల్,బ్యాకు మిత్ర రుక్మిణి, గ్రామ మహిళ సంఘం అద్యక్షురాలు శకుంతల రైతులు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో భారీ ర్యాలీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక



సిరిసిల పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులతో రోడ్డు భద్రతకు సంబంధించి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగింది. విద్యార్థులు రోడ్డు భద్రత గురించి నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు.అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ భావి తరాలకు మీరే ఆదర్శం అని తెలిపారు. గత కొంతకాలంగా ఎక్కువగా రోడ్డు ప్రమాదాల తోనే చనిపోవడం జరుగుతుందని తెలిపారు.డిఎస్పి మాట్లాడుతూ ర్యాలీకి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు మాది భవిష్యత్తు మాది అనే నినాదం ఇచ్చినట్లు అనిపించిందన్నారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో రోడ్డుపై ఉన్న వాహన దారులతో రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# విద్యార్థులు భయం వీడాలి ఒత్తిడికి గురి కావద్దు

- ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎల్లారెడ్డిపేటలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు (సైకియాట్రిస్ట్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి ఆందోళనకు గురి కావద్దనీ, భయం వీడాలని ప్రతిరోజూ శారీరకంగా వ్యాయామం చేయడం, ధ్యానం చేయడంతో పాటు శుభ్రత పాటించడంతో పాటు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అన్నారు. మానసిక సమస్యల కారణాలు, లక్షణాలు మరియు నివారణ మార్గాలపై విస్తృతంగా వివరించారు.అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ హెల్ప్‌లైన్ వన్ డబల్ ఫోర్ వన్ సిక్స్ (14416) నంబర్‌కు కాల్ చేసి ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ గజ్జెల గంగాధర్, కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, గౌతమి బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎం.డి. తాజోద్దిన్, షాహినా సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 58 మంది బాలకార్మికులకు విముక్తి

- ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 31




బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్–XII లో భాగంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 09మంది బాలికలు ఉండగా 49మంది బాలురు ఉన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ –XII బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ –XII నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము,ఆరెఎస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, సతీష్, శ్రావణ్, రాఘవయ్య, సమ్మిరెడ్డి, లక్ష్మణ్, ఏఎస్సై నాగయ్య,పీసీలు మల్లికాంబ,రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కుటుంబ సమేతంగా సమ్మక్కసారలమ్మలను దర్శించి మొక్కులు చెల్లించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

ఏటూరునాగారం(మేడారం) జనవరి 31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



మేడారం, మీడియా సెంటర్,31-01-2026: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని కుటుంబ సమేతంగా నేడు ఉదయం 5 గంటలకు మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గద్దెలపై కొలువైన శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెంట అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఎండోమెంట్ శాఖ అధికారులు ఉన్నారు.

# మేడారం జాతరలో పంచాయితీ రాజ్, మున్సిపల్, సానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

ఏటూరునాగారం(మేడారం) జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్

మేడారం మహా జాతరలో మున్సిపల్, పంచాయతీరాజ్, హెల్త్ వర్కర్స్ అధికారి నుండి కిందిస్థాయి పారిశుధ్య కార్మికుల వరకు సుమారు 5 వేల మంది నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటూ రోడ్లు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం నిర్వహణ చేస్తూ సేవలు అందిస్తున్నారు, జాతరకు నెల రోజుల ముందు నుండి పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జాతర అనంతరం కూడా పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు చెప్పారు, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి ఈ హెల్త్ సానిటేషన్ వర్కర్లను తీసుకోవడం జరిగింది, డిపిఓ, డివిజనల్ పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు నిత్యం అమ్మవారి గద్దెల ప్రాంగణం ఇతర కార్యాలయాలు అధికారుల నివాస ప్రాంతాలు, రహదారుల వెంబడి, మరుగుదొడ్ల పరిశుభ్రత, క్లీనింగ్ , బ్లీచింగ్ తదితర ప్రదేశాలలో అంకిత భావంతో సానిటేషన్ పనులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్త్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, సేకరించిన చెత్త వేస్టేజ్ ని ప్రత్యేక ట్రాక్టర్లు,ట్రాలీ ఆటోలు తదితర వాహనల



ద్వారా సెక్రిగేషన్ చేసి తరలించడం జరుగుతుంది, అధికారులు జాతరలో సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు, జాతర నిర్వహణలో గ్రామీణ మంచినీటి సరఫరా త్రాగునీరు అందించడం, హెల్త్ శానిటేషన్ పనులు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ తదితర మహా జాతరలో సెక్టార్ విభాగాల వారీగా సేవలు విధులు నిర్వహిస్తున్నారు, మీడియా సెంటర్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ములుగు జిల్లా వారిచే జారీ చేయనైనది.

# కారు గుర్తు గెలుపే లక్ష్యంగా గడప గడపకు విస్తృత ప్రచారం

**– బి ఆర్ ఎస్ అభ్యర్థులకు మద్దతుగా అశ్వారావుపేటలో దూసుకెళ్లిన ప్రచారం**

అశ్వారావుపేట ఆర్ సి , జనవరి 31, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు గడప గడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాసాని నాగ శేష పద్మ, మెచ్చ నాగేశ్వరరావు నేతృత్వంలో 19వ, 22వ వార్డుల్లో ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నార్లపాటి శ్రీనివాసరావు, 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జుజ్జారపు శ్రీరామ్‌మూర్తిలకు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను నాయకులు కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి



మోహన్‌తో పాటు యువజన విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో గద్దర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో జై భీమ్ చౌరస్తా వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ గుమ్మడి విట్టల్ 78వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ కేవలం పాటలు రాసి, పాడి కోట్లాది జనం గుండె చప్పుడు కాలేదాయన. ఆచరణ ప్రక్రియకు వెనుకాడక అజ్ఞాతంలోకి వెళ్లి సంవత్సరాల పాటు ఉద్యమ యుద్ధరంగంలో సైనికుడై ముందు నడిచినవారు. అందుకే తిరిగి మైదానంలోకి అడుగిడినా ప్రజాసైనికుని పాత్ర నిర్వహిస్తూ వచ్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి జ్ఞాపకం దళిత రచయిత గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్ రావు ప్రముఖ విప్లవ కవి. వారికి గద్దర్ అనే పేరును స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ రాజ్యాన్ని వ్యతిరేకించిన “గదర్ పార్టీ“ కి గుర్తుగా పెట్టుకోవడం జరిగింది. గుమ్మడి విఠల్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1948లో దళిత కుటుంబంలో జన్మించారు. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో విద్యాబ్యాసం చేసిన గద్దర్. ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్‌లో చదివారు. ఆంధ్రమహాసభ ఉద్యమస్ఫూర్తితో 1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉబికి వచ్చినట్టే, 1969 ఉద్యమం మిగిల్చిన నిరాశానిస్పృహల నుంచి విప్లవోద్యమ లావా ఎగిసిపడిందన్న అవగాహన ఉన్నవారు. భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశాడు. కేవలం పాటలు రాసి, పాడి కోట్లాది జనం గుండె చప్పుడు కాలేదాయన. ఆచరణ ప్రక్రియకు వెనుకాడక అజ్ఞాతంలోకి వెళ్లి సంవత్సరాల పాటు ఉద్యమ యుద్ధరంగంలో సైనికుడై ముందు నడిచినవాడు గద్దర్. అందుకే తిరిగి మైదానంలోకి అడుగిడినా ప్రజాసైనికుని పాత్ర నిర్వహిస్తూ వచ్చాడు ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్.. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ప్రారంభంలో గద్దర్ కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకతలను తయారు చేసుకొని ప్రదర్శించి ప్రజలకు



అవగాహన కల్పించేవారు. ఆ తర్వాత ఆయన అనేక పాటలు రాసారు. 1972 లో జన నాట్య మండలి ఏర్పడింది. ఇది పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించెందుకు. దళితులను మేల్కొల్పెందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది. అయితే 1975లో గద్దర్ బ్యాంకు రిక్రూట్ మెంట్ ఎక్షమ్ రాసి కెనర బ్యాంకులో క్లార్క్‌గా ఉద్యోగం సంపాదించారు. తర్వాత వివాహం చేసుకున్నారు, భార్య పేరు విమల, ఆయనకు ముగ్గురు పిల్లలు, సూర్యుడు,చంద్రుడు మరణించగా వెన్నెల ఉన్నారు సాహిత్య సాంస్కృతిక రాజకీయ చరిత్రలో మార్పు కోసం కృషి చేసిన చరిత్రపురుషునిగా గద్దర్ సుస్థిరంగా నిలిచివుంటారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా నాయకులు మద్దెల రాజనర్స్ ఏడబోయిన ప్రభాకర్ తుమ్మల సాయికుమార్ గంగి స్వామి నాందేడ్ అనిల్ కుమార్ బంటు ప్రసాద్ తోడేటి చంద్రయ్య బరిగెల అనూజ్ టేకుమల్ల పర్శ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సమావేశం విజయవంతం

కామారెడ్డి, జనవరి 31 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు2026 ముగింపు సమావేశం సందర్భంగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాయకత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ , గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు భాగస్వాములై విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల నుంచి హెవీ వెహికల్ డ్రైవర్ల వరకు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు సహా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, 2030 నాటికి రోడ్డు ప్రమాదాలను 50 శాతం మేర తగ్గించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యానికి అనుగుణంగా రవాణా శాఖ పలు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. సమాజంలో ఒక రోజులోనే మార్పు రావడం సాధ్యం కాదని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరియు ప్రజల సహకారంతో రాబోయే కాలంలో తప్పకుండా మంచి మార్పు కనిపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన



కారణాలని తెలిపారు. ఈ ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ద్విచక్ర వాహన దారులకు సంవత్సరం పొడవునా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ముగింపు సమావేశంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, మోమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ ఇజాజ్ ఖాన్, రవాణా శాఖ అధికారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పుడమి తల్లికి హారం వృక్ష సంపద

సంగారెడ్డి జనవరి 31( తెలంగాణ పత్రిక న్యూస్...

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మదర్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. వృక్ష సంపద పుడమి తల్లి రక్షణ వంటిదని, వృక్షాలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిని వృక్షాలు మానవ జీవన విధానంలో ఒక భాగమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి వృక్షాలను కాపాడుతామని జీవరాశి మొనగాడులో



భాగస్వాముల మోగుతామని వాతావరణ కాలుష్యాన్ని తొలగిం చడానికి తమ వంతు కృషి చేస్తామని వృక్షా జంతువు జీవజాల మనుగడను కాపాడుతామని పుడమి తల్లి అభివృద్ధిలో భాగస్వాముల మవుతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. వృక్షాలు కూడమి తల్లికి హారము వంటివని ప్రకృతి పరిశుద్ధంగా ఉంటుందని ప్రకృతి అందాలు జంతు జీవరాశి కి ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ సోఫియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, కళాశాల వివిధ విభాగ దిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు సముచిత స్థానం కల్పించేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే...

**– మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్..**



తెలంగాణ పత్రిక బోధన్ మండలం.జనవరి 31 :

నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని బీసీలకు సముచిత స్థానం కల్పించేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అన్నారు. శనివారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సమక్షంలో, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల దేవీదాస్, బింగి గంగాధర్‌లు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలోనే బీసీ లకు సముచిత స్థానం, సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్మ సతీశ్, బొడ్డు నారాయణ, పట్నంరవి, శ్రీకాంత్, సంతోష్ లు ఉన్నారు.

# చండూరులో జిల్లా పరిషత్ సీ.ఈ.వో బి. శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ

తెలంగాణ పత్రిక .జనవరి 31 :

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. బి. శ్రీనివాసరావు శనివారం చండూర్ మండలానికి ఆకస్మికంగా విచ్చేసి, మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం



సిబ్బందితో మాట్లాడి అవసరమైన సూచనలు ఇచ్చారు. తదుపరి మునుగోడు రోడ్డులో ఏర్పాటు చేసిన ఎస్. ఎస్. టి. బృందాన్ని సందర్శించి, వాహనాల తనిఖీ విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల విధులను సమర్థవంతం గా నిర్వహిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. యాదగిరి, మున్సిపల్ సిబ్బంది సాయిరాం, ఎస్. ఎస్. టి . బృంద సభ్యుడు అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదావిధిగా ప్రజావాణి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి జనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్...

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీన యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ ప్రావీణ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 12 వ వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న పులి మామిడి మమత



సదాశివపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త అయిన పులిమామిడి రాజును 12వ వార్డు తరపున మాపై నమ్మకం ఉంచి మీరందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించారని గుర్తు చేశారు. 12 వ వార్డులో ప్రతి వాడలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తీర్చామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా మాకు తోచిన సహాయాన్ని అందించామని, ఇంకా రానున్న రోజుల్లో కూడా మా యొక్క సేవలను 12 వ వార్డు ప్రజలకు అందిస్తామని, అదేవిధంగా ఇప్పుడు కూడా మన వార్డును ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి మీరందరూ ఏకమై మాపై నమ్మకం ఉంచి ఈసారి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. నేను చెప్పడం కాకుండా మీరే గమనించి, మన వార్డు అభివృద్ధిని చూసి, ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు మాధవి, శశికళ, రాణి, పుష్పమ్మ, కృష్ణవేణి, అనిత, అనిల్, గుణాకర్, వేణు, చిన్న, జిబ్జు, రాము, సోమ శంకర్, ఫయాజ్, జబ్బార్, ఫహీం, ఇలియాస్, మల్లేశం, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, సురేష్, చోటు, షకీల్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు,12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీణవంక సమ్మక్క- సారలమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, జనవరి 31 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ ఉత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీణవంక సమ్మక్క సారలమ్మ లకు ఎత్తు బంగారం సమర్పించి, గ్రామస్తులతో కలిసి డప్పు చప్పులతో భారీ ర్యాలీగా సామూహికంగా వెళ్లి, వనదేవతలైన సమ్మక్క -సారలమ్మలను కుటుంబ సమేతంగా దర్శించుకుని, టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ దర్శనంలో ఎమ్మెల్యే వెంట, గ్రామ సర్పంచ్ సరోజన రాజేంద్రప్రసాద్, బిఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పంచ్ మహేందర్, మాజీ ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సింగీతం బ్రాంచ్ వారి సౌజన్యం




సంగారెడ్డి జనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్.

సంగారెడ్డి జిల్లా రాయిపల్లి గ్రామ సర్పంచ్ కాశీ బసవరాజ్ పాటిల్ గారి ఆద్వర్యంలో రాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాసిత అవగాహనపై కళాకారుల చే మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటు వంటి రీతిలో ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై మరియు పొదుపులపై మెజీషియన్ ఎం. తేజ కుమార్, డప్పు ప్లేయర్ ఎం. వేణు గ్రామస్తులకు, మహిళలకు, మరియు రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ మాట్లాడుతూ, రైతులు సకాలంలో బ్యాంకులో అప్పులు రినీవల్ చేసుకొవాలని, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకోని బ్యాంకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని గ్రామస్తులకు, సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్యస్ పార్టీ గ్రామ అద్యక్షులు కాశీ రత్నప్ప పటేల్,బ్యాకు మిత్ర రుక్మిణి, గ్రామ మహిళ సంఘం అద్యక్షురాలు శకుంతల రైతులు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల అరికట్టడం కోసం అందరం శ్రద్ధ వహించాలి

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోసి







కామారెడ్డి , జనవరి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామ ప్రజలతో మమేకమైన పంచాయితి కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, సెల్ఫ్ అండ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు బాల్య వివాహాలు అరికట్టడం, చిన్నారులకు పోషకాహారం అందించడం, అవగాహన కల్పించడంలో ముఖ్యపాత్ర వహించాలి. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య నిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ శనివారం జిల్లా కేంద్రం లోని కళాభారతి లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కామారెడ్డి , మహిళ శిశు సంక్షేమ శాఖ వారి సంయుక్త ఆద్వర్యం లో మహిళలు , పిల్లల రక్షణ సామాజిక బాధ్యత అనే అంశంపై గ్రామ సెక్రటరీలు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక చైర్మన్ గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి శ్రీ జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ అతిథులను జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం. సుష్మ వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం దీప ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి డా.చి.వి.ఆర్.ఆర్. వరప్రసాద్ అందించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ,అదనపు జిల్లా కలెక్టర్ వి. విక్టర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ , జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల తమ ప్రసంగాల్లో మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అతిథి గౌరవంగా హాజరైన జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణ, మహిళలపై వేధింపుల నిరోధానికి చట్టాల పై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ముఖ్య అతిథి జస్టిస్ పి.సామ్ కోషీ మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారాయని, ఇవి చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్ట విరుద్ధమని, దీనికి పాల్పడిన తల్లిదండ్రులు, పెద్దలు, మధ్యవర్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికల హక్కులను కాపాడటానికి, వారి విద్యను ప్రోత్సహించడానికి సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చట్టం , బాల్య వివాహాల నిషేధ చట్టాల అమలులో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణలో న్యాయ సేవల సంస్థలు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మళ్ళీ వచ్చే ఏడాది సమావేశంలో కామారెడ్డి జిల్లాలో ఎలాంటి కేసులు ఉండకుండా జిల్లాను ముందుంచాలని అన్నారు. ఈ సందర్భంగా పోక్స్ చట్టం, బాల్య వివాహాల నిషేధం పై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నుంచి రక్షించబడిన పిల్లలు (3), కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక అధికారులు (6), బాన్సువాడ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు (5) సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాల్లో కృషి చేసిన ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు వీల్ చైర్లు, "పీపుల్ ఫర్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్" అనే ఎన్‌జీఓ ద్వారా ఐదుగురు మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం మహిళలు,పిల్లల రక్షణ పై అవగాహన కలిగించే స్కిట్‌ను ప్రదర్శించింది. చివరగా సీనియర్ సివిల్ జడ్జి డా. సుర సుమలత వందన సమర్పణ అనంతరం న్యాయ సేవా కార్యాలయంలో మదర్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభించి, బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.

# సాలూర సొసైటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారు

- డీసీసీబీ సీఈఓ నాగభూషణ్..



తెలంగాణ పత్రిక. బోధన్ మండలం జనవరి31 :

రైతులకు సేవలు అందించడంలో సొసైటీ సీఈఓ బస్వంత్ రావు ముందంజలో ఉండేవారని, కార్యవర్గం, సభ్యుల, రైతుల సహకారంతో సొసైటీ ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళారని కొనియాడారు. శనివారం బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. బస్వంత్ రావు విధి నిర్వహణలో తన నిజాయితీ ని చాటుతూ ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం అభినందనీ యమన్నారు. గత 42 సంవత్సరాలుగా సహకార రంగంలో సుధీర్ఘ కాలం అంకిత భావంతో సహకార సంఘాలతో పాటు జిల్లా కేంద్రం సహకార బ్యాంకు జిల్లా సహకార శాఖ అభివృద్ధికి సేవలు అందించి సహకార రంగానికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా బస్వంత్ రావు దంపతులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శశిభూషణ్, ఎంపిడిఓ శ్రీనివాస్, డీసీసీబీ మాజీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారి, సొసైటీ మాజీ చైర్మన్లు అల్లే జనార్దన్, శరత్, రవి, ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, సర్పంచ్ సోక్కం లావణ్య, గ్రామ పెద్దలు ఇత్తేపు శంకర్, క్లస్టర్ అధికారి రవీందర్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భీమారం లో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

- చెక్కపల్లి స్వాతి-సంజీవ్ (సర్పంచ్)



భీమారం తెలంగాణ పత్రిక జనవరి 31

జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో సీఎం కప్2026 రెండో ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో నీరజ, ఎం ఈ వో మధుసూదన్ రెడ్డి, ఒడ్యాడ్ సర్పంచ్ బొమ్మెనా ప్రశాంత్ లతో కలిసి ప్రారంభించిన భీమారం సర్పంచ్ చెక్కపల్లి స్వాతి -సంజీవ్. క్రీడాకారులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడాకారులు శ్రమతో సాధన చేసి రాష్ట్ర స్థాయిలో కూడా భీమారం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలో రాణించడం వల్ల క్రీడా కోటలో ఉద్యోగాలు కూడా పొందవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను వెలికి తీయడంలో ఈ క్రీడా పోటీలు ఉపయోగపడతాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్, సాయి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు...

# షేర్ పల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 31 జనవరి 2026

మండల పరిధిలోని సేరుపల్లి గ్రామంలో ఈరోజు పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో వివరాల ప్రకారం ఈరోజు సేరుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల్ తాసిల్దార్ రాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి నారాయణ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజు మాట్లాడుతూ దేశంలో పుట్టినటువంటి ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మన భారత రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. అలాగే ప్రాథమిక హక్కుల పై గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కుల మత లింగ వివక్షను నిర్మూలించాలని సూచించారు. దళితులకు గిరిజనులకు బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం మన విధి. ఏదైనా గ్రామంలో వివక్ష ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. అదేవిధంగా ఎంపీడీవో రవి నారాయణ మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు లభించేలా అధికారులు చూడాలని వారు అధికారులను కోరారు. తదుపరి ఎస్ఐ హిమబిందు మాట్లాడుతూ చట్టాల గురించి వివరించారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల కేసుల అమలు పెండింగ్ కేసుల పరిష్కారానికి మార్గాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల వెంకటయ్య యాదవ్ వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్....

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్ణీత గడువులో వేగవంతంగా, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఈఆర్‌వోలు సమగ్ర పర్యవేక్షణ చేపట్టి, ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని తెలిపారు.



బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి,క్షేత్రస్థాయిలో ప్రక్రియ వేగంగా సాగేలా పర్యవేక్షణను మరింత పటిష్టం చేశామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జంతు సంక్షేమ పక్షోత్సవాలు, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు





కొడిమ్యాల, జనవరి 31.(తెలంగాణ పత్రిక, ప్రతినిధి).

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం జంతు సంక్షేమ పక్షోత్సవాలు పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలపై అవగాహన తెలుపుతూ కొడిమ్యాల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పశు వైద్యులు డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 14 నుండి జనవరి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవం ను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పక్షోత్సవం ప్రధాన లక్ష్యం జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడం, జంతు సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని పేర్కొన్నారు. పశువులకు తగిన ఆహారం, నీరు, నివాసం కల్పించడం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాధాన్యత, జంతువులపై హింసను నివారించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనోసిస్ (జంతువుల నుండి మనుషులకు వచ్చే) వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రేబిస్, ఆంత్రాక్స్, టీ బి, బ్రూసెల్లోస్ తదితర వ్యాధులు గురించి అవగాహన కల్పించారు . పక్షోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్.రాకేష్, ఎస్.రాజేశం వెటర్నరీ అసిస్టెంట్, గోపాలమిత్ర వి. రాజు, కార్యక్రమం నిర్వహణ ఇంచార్జి ఉపాధ్యాయులు వెంకటరమణ, రాజేశం మల్లేశం, అనుప రెడ్డి, సత్యానందం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 5వ వార్డ్ లో మచ్చ సురేష్‌ను గెలిపియ్యండి అండగా ఉంటా





- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తొర్రూరు 5వ వార్డులోని హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తే, లంబాడీ బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. మహిళలకు అందించాల్సిన ఇందిరమ్మ చీరల పంపిణీలో కమిషన్ల కోసం మహిళా సంఘాల పేరుతో రూ.450 కోట్ల రుణాల వ్యవహారంలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు.రైతుల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్న ఎర్రబెల్లి, రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచిన అపద్బాంధవుడు ఆయనేనని అన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ప్రశ్నించాలని, వారి దొంగ హామీలను నిలదీయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రత్యేకంగా 5వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మచ్చా సురేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహం పై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్
- నార్సింగి జనవరి 31 ఇదే నిజం

జనవరి 31.(తెలంగాణ పత్రిక, ప్రతినిధి)

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహం పై వాట్సాప్ గ్రూపులు సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ హెచ్చరించారు. పట్టణంలో శివాజీ విగ్రహ ఏర్పాటు చేయడం పై కొందరు అభ్యంతరం చేశారంటూ వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ లు వైరల్ కావడంతో సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై సృజన స్వయంగా పట్టణానికి చేరుకుని పరిస్థితిని పర్య వేక్షించారు. ఈ సందర్భంగా సీఐ స్థానిక యువత నాయకులు సర్పంచ్ ఆకుల సుజాత, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి,తహసీల్దార్ గ్రేస్ బాయి,ఈ.ఓ నాగ భూషణం తో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలోనే మాట్లాడారు.సోషల్ మీడియా లో ప్రచారం జరిగినట్లుగా ఇప్పటి వరకు శివాజీ విగ్రహం ఏర్పాటు పై ఎవరూ అభ్యంతరం చేయలేదన్న విషయం విచారణలో వెల్లడైనట్లు సీఐ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కొందరు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థలం కేటాయించాలని ఈఓ నాగభూషణం కు వినతిపత్రం అందచేసారని కానీ శివాజీ విగ్రహ స్థాపనకు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదని



దానినే కొందరు వక్రీకరిస్తూ శివాజీ విగ్రహం ఏర్పాటు పై అభ్యంతరాలు చేస్తున్నారని వదంతులు సృష్టించారని అన్నారు.తప్పుడు ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు.శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలను కుంటున్న ప్రదేశంలో భవిష్యత్తు లో రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఆ అంశాన్ని మరోసారి పరిశీలించాలని అవసరమైన అన్ని అనుమతులు తీసుకుని భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు అన్నింటినీ పోలీసులు పర్యవేక్షిస్తున్నారని సీఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే రమణారెడ్డిని కలిసిన దోమకొండ బిజెపి నాయకులు



కామారెడ్డి, జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి ని కామారెడ్డి లోని ఆయన నివాసంలో శనివారం దోమకొండ మండలం కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు కలిసి పార్టీ గురించి చర్చించారు.బిజెపి దోమకొండమండల అధ్యక్షుడు మద్దూరి భూపాల్ రెడ్డి తిప్పాపురం రవి కంది మనోజ్ కుమార్ పన్యాల రవీందర్ రెడ్డి పున్న లక్ష్మణ్ అబ్రబోయిన సిద్ధ రాములు పాల్గొన్నారు.

# ఊర పండగకు విరాళం అందజేత

కామారెడ్డి ,జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండలో జరుగుతున్న ఊర పండగకు గ్రామానికి చెందిన బోరెడ్డి మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ.5116/- విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్యకు ఆయన నగదును అంద జేశారు. ఊర పండగ అమ్మవార్లకు మొక్కులో భాగంగా విరాళం అందజేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలోఊర పండగ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మర్రి శేఖర్, కూర చంద్రం, సంతోష్ రెడ్డి, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, నల్లపు శ్రీనివాస్, గణేష్, నాగరాజ్, పాలకుర్తి శేఖర్, బీసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో 61వ నామమేషన్లు అంగీకారం

- కమిషనర్ నదీమ్




వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జనవరి 31

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్నికల్లో బాగా స్క్రూటీనీలో భాగంగా మొత్తము 92 నామినేషన్లు రాగా 61 నామినేషన్లను సంబంధిత అధికారులు ఆర్వో అంగీకరించడం జరిగిందని డూప్లికేట్ సెట్‌లను తొలగించడంతో 61వ నామినేషన్లను అధికారుల అంగీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ నదీమ్ ఒక ప్రకటనలో తెలిపారు వేసిన ప్రతి నామినేషన్ను అంగీకరించడం జరిగిందని ఏ ఒక్కటి తొలగించలేదని వారు పేర్కొన్నారు.

# ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జనవరి 31

ఆత్మకూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ టౌన్ అధ్యక్షులు నల్లగొండ శ్రీనుల అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు రైమతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 123 కోట్లతో బ్రిడ్జి పనులు చేపడుతున్నట్లు మంత్రి నిధుల నుండి 15కోట్ల రూపాయలు ఆత్మకూరు టౌన్‌లో 100 ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్తఫానగర్ సర్పంచ్ సుకన్య ఆధ్వర్యంలో గ్రామసభ

- గ్రామ అభివృద్ధి సమస్యల పై చర్చ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ పంచాయతీలో శనివారం రోజున సర్పంచ్ బండ సుకన్య ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ గ్రామ సభలో గ్రామస్తులు అభివృద్ధి పనుల కోసం పలు అంశాలను సర్పంచ్ కు తెలియజేస్తూ ఉపాధి హామీ మంచినీటి సౌకర్యం వీధి దీపాలు డ్రైనేజ్ లు సిసి రోడ్ స్మశాన వాటికకు కరెంటు స్తంభాలు వారానికి ఒకసారి కూరగాయల సంత తోపాటు పలు అంశాలను తెలియజేశారు వీటన్నింటినీ త్వరలో పూర్తిగా అయ్యేలా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సివంది దేవేందర్ వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ అనంత భారతి శరిపల్లి సరస్వతి మారబోయిన లావణ్య మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు సభ్యులు బండ రమేష్ కొక్కు వెంకటి పంచాయతీ కార్యదర్శ ఏ ఏ నం జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాదరావు బండ రవికుమార్ శివాని దేవయ్య బిజెపి నాయకులు బండ దేవయ్య కోక్కు దేవేందర్ బిఆర్ఎస్ నాయకులు తిరుపతి సరిపల్లి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీలో గెలవడం ఖాయం: మంత్రి పొంగులేటి పేదలకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం వల్లే పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల ను గెలిపించారు. అదే విధంగా పట్టణ ప్రాంతంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల ను దీవించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. టికెట్ రాని వాళ్లకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది మంత్రి పొంగులేటి.

## సంగారెడ్డి రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం





సంగారెడ్డి జనవరి 31 (తెలంగాణ పత్రిక) న్యూస్.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు సంగారెడ్డి రూరల్ ఎస్సై మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పసల్వాది శివారులో శుక్రవారం ఆర్టీసీ బస్సు, స్కూటిని ఢీకొన్నాయి స్కూటీపై ఉన్న అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ (20) స్పాట్ లోని మృతి చెందగా వెనుక కూర్చున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృత దేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, ప్రమాదం పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దోమకొండలో బురుజు వద్ద కొలువుదీరిన సారలమ్మ

కామారెడ్డి ,జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఊర పండగలో భాగంగా శుక్రవారం బురుజు వద్ద సారలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు స్థానిక కుల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో సర్పంచ్ నాయకత్వంలో జరుగుతున్న ఐదు రోజులపాటు ఊర పండగలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారం బురుజు వద్ద సారలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు ఆయాకుల సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున బురుజు వద్దకు తరలివచ్చి సార్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని కోరుకున్నారు. ఊర పండగలో భాగంగా గ్రామంలోని ఉరదేవతలైన ముత్యాలమ్మ ఊరడమ్మ కట్ట మైసమ్మ దేవతల విగ్రహాలను ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించారు ఐదు రోజులపాటు గ్రామంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసుకుని ముందుకు సాగుతున్నారు. ఊర పండగలో అన్ని కులాలు మతాలకతీతంగా అందరూ బ్రిడ్జి వద్ద ఏకమై సంతోషంగా ఉత్సవాలను జరుపుకోవడం కొత్త శకానికి నాందిగా చెప్పుకుంటున్నారు మహిళలు ఆనందానికి అవధులు లేవు. నువ్వు చాలా తిలకించడానికి చిన్న పెద్ద మహిళలు అందరూ పెద్దఎత్తున గురించి వద్దకు తరలివచ్చి ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు.



## తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్తాం

### మండల సమన్వయ నాయకులు అనంతుల ఆంజనేయులు

నడిగూడెం జనవరి 31 (తెలంగాణ పత్రిక)

ఇటీవల లాక్ అప్ డెత్ అయిన కర్లరాజేష్ మరణంపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై చేస్తున్న ఆరోపణలు అర్థరహితం అని మండల టిఆర్ఎస్ సమన్వయ నాయకులు అనంతల ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసిన మల్లయ్య క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే ధ్యేయంగా గ్రామ స్థాయి నేతలు నోరు పారేసుకోవడం హాస్యాస్పదం. అని సీఎంఆర్ఎఫ్ నిధులలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు, ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరే అన్న సంగతి మర్చిపోవద్దు అని దమ్ముంటే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి నిజాలు తేల్చాలని తప్పుడు ఆరోపణలతో బురద చల్లడం ఆపండి అని అన్నారు. ఒక దళిత యువకుడి మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే. రాజేష్ మరణానికి అసలు కారణం ఏమిటో, ఎవరి ఒత్తిళ్ల వల్ల అతను ఇబ్బంది పడ్డాడో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు అని గత ఏడాది కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి పాత విషయాలను, స్కామ్‌లను తెరపైకి తెస్తున్నారు. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయి అని మల్లయ్య ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఇలాంటి చౌకబారు విమర్శలు చెరపలేవు. మల్లయ్య విజ్ఞత గురించి మాట్లాడే ముందు, మీరు



అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏం చేశారో చెప్పండి. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. రాజేష్ మరణానికి బాధ్యులు ఎవరో కాలమే నిర్ణయిస్తుంది, అంతవరకు ఈ శవ రాజకీయాలు కట్టిపెట్టండి."అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేకల గంగరాజు మండల నాయకులు బొల్లం శ్రీనివాస్ నల్లమాద నారాయణరావు వల్లెపు శ్రీనివాస్ ఉద్యమ నాయకులు మహమ్మద్ రఫీ నడిగూడెం గ్రామ కార్యదర్శి కాసాని సతీష్ యూత్ నాయకులు మేకల వీరబాబు అమర బోయిన సైదారావు పోలె బోయిన నాగరాజు శ్రీరాముల శేషు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల పట్టణం,తెలంగాణ పత్రిక,జనవరి 31

తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ బాధ్యతాయుత జర్నలిజానికి నిదర్శనంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్, తెలంగాణ పత్రిక బ్యూరో చీఫ్ పురాణం సురేష్ పాల్గొని,పత్రిక లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ పై వివరించారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడమే తెలంగాణ పత్రిక ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.ఇట్టి కార్యక్రమంలో 1మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కూతురు రాజేష్,10 మాజీ కౌన్సిలర్ ఎస్.కె చాంద్ పాషా, ఏనుగుల రాజు, తెలంగాణ పత్రిక రిపోర్టర్లు గంగాధరి సురేష్, చింత సుధీర్, భోగ నాగభూషణం,సంద రాజశేఖర్, సాయి



కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

- మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)31/01/26

బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్లు. అలంపూర్ మున్సిపాలిటీలో వేంగంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మునిసిపాలిటీ నుంచి 20 మంది బి ఆర్ఎస్ నాయకులు ,బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ ఎండీ ఇంతియాజ్ అలీ, తెలుగు సంఘం మండల అధ్యక్షుడు తెలుగు మద్దిలేటి, చిన్న ముక్తర్, ప్రేమ్ దాస్, జయన్న,స్వాతి రజనీ,జమ్మన్న, మరియు మైనార్టీ సభ్యులు , అబ్బాస్ అలీ,ఖాసిమీయ,తదితరులు ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింధి వీరికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## ఒక్కసారి అవకాశం ఇవ్వడం అభివృద్ధి చేసి చూపిస్తాం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)31/01/26

8.వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఠాగూర్ తిమ్మప్ప ఐజ మున్సిపాలిటీ లో 8.వవార్డు నందు భరత్ నగర్ తెలంగాణ చౌరస్తా న్యూ బస్టాండ్ ఏరియా 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఠాగూర్ తిమ్మప్ప గడపగడప ప్రచారం చేశారు. చదువుకున్న వ్యక్తిగా నన్ను గెలిపిస్తే కాలనీలో సీసీ రోడ్ల వ్యవస్థను, డ్రైనేజీ వ్యవస్థను అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా చేయిస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘు గౌడ్ ఠాగూర్ కృష్ణ సార్ రమేష్ సార్ కృష్ణ సాయి, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగలను పట్టిన దమ్మపేట పోలీసులు

తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 31)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం కేసును దమ్మపేట పోలీసులు చాకచక్యంగా ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన (90) కిలోల కాపర్ వైర్, దొంగతనానికి ఉపయోగించిన వైరు కట్టర్-1, రెంచులు -5, గడ్డపలుగు-1మరియు నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్స్-3 మరియు రవాణాకి ఉపయోగించిన మారుతి సుజుకి కారురి. నెం: టిజి-07- ఎక్స్-1983 స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు ఏ 1: పల్లా లోవరాజు తండ్రి: అప్పారావు, వయసు 33 సంవత్సరాలు, కులము యాదవ, నివాసం: చిన్న చంకలపూడి గ్రామము, పత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ఏ 2- రేఖ సుదీర్, తండ్రి : బాబురావు,19 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం పారుపాక గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఏ3: సారిక సురేష్, తండ్రి : సూర్యనారాయణ, వయస్సు: 28 సంవత్సరాలు, కులం :తూర్పు కాపు, నివాసం: వేములూరు గ్రామం, కొవ్వూరు మండలం ఈ సందర్భంగా దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గురు నేరస్తులు దమ్మపేట మండలం దొంగలించిన ట్రాన్స్ఫార్మర్స్ 90 కిలోల కాపర్ వైర్ ని దమ్మపేట గ్రామంలో చెట్ల పొదలలో పెట్టి వెళ్ళిపోయారు అని, డబ్బులు అవసరమై శనివారం ఉదయం సమయంలో దమ్మపేట కు కారులో వచ్చి, కారు డిక్కీ లో పెట్టుకొని రాగి వైర్ ను రాజమండ్రి లో అమ్ముకుందాం అని వెళ్తుండగా అచ్యుతాపురం క్రాస్ రోడ్డు వద్ద ఉదయం 11:00 గంటలకు నేను మా సిబ్బంది




అయిన లక్ష్మణ్, రామకృష్ణరెడ్డి, కాలేశవలీ, రమేష్, నాగ ముత్యం తదితరులు వాహన తనికి చేయుచుండగా అట్టి వాహన తనిఖీలో పట్టుపడినారు అని, ప్రజా ఆస్తిని ధ్వంసం చేయడం లేదా దొంగతనానికి పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పైన తెలిపిన ముగ్గురు నిందితులపై సెక్షన్ 111(2)(బి) బి. ఎన్.ఎస్ ప్రకారం ఆర్గనైజేడ్ క్రైమ్ కింద వారికీ జీవిత ఖైదు పడే విధముగా కేసు ఫైల్ చేయడం జరిగింది అన్నారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగలను పట్టుకున్నందుకు ఎస్. పి రోహిత్ రాజ్, డిఎస్పీ సతీష్ కుమార్, సి.ఐ నాగరాజు లు దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి ని, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, రామకృష్ణ రెడ్డి లను అభినందించారు .

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

**- మందుముల పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 31 తెలంగాణ పత్రిక

సీఎంఆర్ఎఫ్ పేద మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా జంగయ్య 60 వేలు, రోహిత 60 వేలు, సంధ్య 60 వేలు, ప్రవీణ్ కుమార్ 60 వేలు,పైలా నాగరాజు 57 వేలు, గుమ్మడిల్లి మల్లేష్ 60 వేలు, గోల్కొండ జంగయ్య 31వేలు, వెంకటేష్ 25 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాప్రార సాయి గౌడ్ ఆకిటి ఆగం రెడ్డి సల్ల



ప్రభాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి రమణ మదన్ గౌడ్ రాజేష్ కృష్ణారెడ్డి గుమ్మడిఎల్లి కిషోర్ జంగయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు చరిత్ర పై అవగాహన పెంచుకోవాలి

నంగునూరు, జనవరి 31 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తెలంగాణ చారిత్రక బృంద సభ్యునిగా తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో సంచరించి అనేక చారిత్రక విషయాలను బయటకు తీశారని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అన్నారు. నంగునూరు గ్రామానికి చెందిన ఔత్సాహిక చరిత్రకారుడు “నంగునూరు చరిత్ర“ పుస్తక రచయిత కొలిపాక శ్రీనివాస్ “నంగునూరు చరిత్ర“ పుస్తకాన్ని నంగునూరు జడ్.పి.హెచ్.ఎస్.పాఠశాల గ్రంథాలయానికి శనివారం బహుకరించారు. కొత్త తెలంగాణ చారిత్రక బృందం సభ్యుడు అయిన కొలిపాక శ్రీనివాస్ తన స్వగ్రామం నంగునూరుకు సంబంధించిన చారిత్రక విషయాలను పరిశోధించి “నంగునూరు చరిత్ర“ రచించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ చరిత్రపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. చరిత్ర తెలుసుకుంటూనే భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ కృషిని అభినందించారు. తెలంగాణ కొత్త చారిత్రక బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్వతహాగా, ఆసక్తితో అనేక ప్రాంతాలలో ఉన్న చారిత్రక విషయాలను తెలుసుకుంటూ, కొత్త చరిత్ర విషయాలను బయటకి వెలికి




తీస్తున్నానని తెలిపారు. చారిత్రక పూర్వ యుగం కాలం నాటి రాతి పరికరాలు, టెర్రకోట బొమ్మలు, వర్తమాన మహావీర విగ్రహం, ఆది మానవుల సమాధులు, యుద్ధ వీరుల విగ్రహాలు లాంటి అనేక చారిత్రక విషయాలను పరిశోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, వై.రాంగోపాల్ రెడ్డి, కొత్తపల్లి రవి, నగేశ్, రాజమౌళి, రాజు, సుశీల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కష్టంలో అండగా నిలిచిన దివ్యాంగుల జేఏసీ

- సురభి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దివ్యాంగుడికి సహాయం
- ఆసుపత్రి ఖర్చులకు రూ.5,700 నగదు అందజేత
- మానవత్వానికి నిదర్శనంగా జేఏసీ చొరవ

నంగునూరు, జనవరి 31(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన గంధమల్ల జగన్ (దివ్యాంగుడు)మూడు రోజుల కిందట అనుకోకుండా కిందపడి కాలు విరిగి సురభి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు వెంటనే స్పందించారు. సురభి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంధమల్ల జగన్‌కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం దివ్యాంగుల జేఏసీ నాయకులు రూ.5,700 నగదు సహాయం అందజేశారు. కష్టకాలంలో తోటి దివ్యాంగుడికి అండగా నిలబడారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... దివ్యాంగులు కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలవడం తమ బాధ్యత అని చెప్పారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి జేఏసీ అండగా ఉంటుంది అని తెలిపారు. సహాయం



అందడంతో గంధమల్ల జగన్ కుటుంబ సభ్యులు జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిడిశెట్టి నారాయణ, పిల్లి అంజయ్య, బొంగోని శ్రీశైలం, గూడూరి బాబు, పందుల బాలమణి, చందనగిరి రాజు, పిట్ల జ్యోతి, ఆకారం రాణి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జింక యాదగిరి, ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో“ రెబల్ “సెగ




సంగారెడ్డి జనవరి 31 తెలంగాణ పత్రిక న్యూస్...

సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బిఆర్ఎస్, అభ్యర్థుల జాబితా ప్రకటించినప్పటికీ ఆ పార్టీల నుంచి భారీగా నామినేషన్లను వచ్చాయి. బి ఆర్ ఎస్ నుంచి 109 మంది, కాంగ్రెస్ నుంచి 89 మంది నామినేషన్లు వేయడంతో రెబల్స్ బెడద కలవరపెడుతోంది. మరోవైపు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించి నీ బిజెపి నుంచి 69 మంది పోటీకి సిద్ధమయ్యారు. ఆశావావులు స్వతంత్రంగా బరిలో నిలుస్తుండడంతో ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తల పట్టుకునే స్థాయికి చేరింది ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతున్న పార్టీలను సరిదిద్దీ క్రమంలో ఉన్నారు.

# సార్లమ్మను దర్శించుకున్న గ్రామ పెద్దలు



కామారెడ్డి ,జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బూర్జి వద్ద శనివారం ప్రతిష్టించిన సారాలమ్మ అమ్మవారిని గ్రామంలో గల వివిధ పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు మాజీ ప్రజా ప్రతినిధులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆధార్ సేవలు పునః ప్రారంభం



నంగునూరు, జనవరి 31(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభించినట్లు ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన దాదాపు ప్రతి పనికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, ప్రజల సౌకర్యార్థం ఈ ఆధార్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆధార్ కేంద్రంలో ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు,ఫోటో మార్పు, బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి స్కాన్) సవరణలు,నూతన ఆధార్ కార్డు నమోదు, ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి బాలుడి ఆధార్‌కు బయోమెట్రిక్ నవీకరణ, చిరునామా (అడ్రస్) సవరణలు వంటి సేవలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ సేవలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా సంబంధిత ఋజువు పత్రాలు (ఆధార్ కాపీ, అడ్రస్ ప్రూఫ్, జనన ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు) తీసుకువచ్చి సేవలు పొందాలని సూచించారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధార్‌కు సంబంధించిన సవరణలు, నవీకరణలు చేసుకోవాలని ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి




నంగునూరు, జనవరి31(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2026 నూతన సంవత్సర కాలమానిని శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఉపాధ్యాయుడి స్థానం చాలా గొప్పదని చెప్పారు. విద్యార్థులను దేశభక్తులుగా భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు అందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ జాతీయవాద ఉపాధ్యాయ సంఘం తపస్ లో పనిచేయడం గర్వకారణంగా భావించాలన్నారు. ఉపాధ్యాయ మిత్రులందరూ తపస్లో చేరి దేశ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. తపస్ మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం విడనాడి వెంటనే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను, డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలకు పిలుపునిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడీల శ్రీకాంత్, వీరేశం, జైపాల్ యాదవ్, వెంకటేశం, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, చంద్రం, బాలమల్లు, శ్రీహరి, లక్ష్మీ నర్సయ్య, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, సుమ, నాగలక్ష్మి, లావణ్య, ధరణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**- నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**



రాజేంద్ర నగర్ ప్రతినిధి, జనవరి 31 తెలంగాణ పత్రిక.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు శనివారం రోజు తిరుమల లో వైకుంఠ ద్వారం ద్వారా ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో బాకారం గ్రామ సర్పంచ్ ఏ. వెంకటేష్ గౌడ్,జి.శ్రీశైలం గౌడ్,ప్రభాకర్,కే.వెంకటేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా శోభ కృష్ణారెడ్డి

**- భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలు**




పటాన్చెరు నియోజకవర్గం జనవరి 31 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శోభ కృష్ణారెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శోభ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వార్డులోని ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.మహిళలు, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీణవంక సమ్మక్క- సారలమ్మ ను దర్శించుకున్న బిఆర్ఎస్ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్.

వీణవంక ప్రతినిధి, జనవరి 31 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ ఉత్సవం లో భాగంగా శుక్రవారం రాత్రి రాష్ట్ర మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.వీణవంక సమ్మక్క సారలమ్మ లకు ఎత్తు బంగారం సమర్పించి, వనదేవతలైన సమ్మక్క -సారలమ్మలను కుటుంబ సమేతంగా దర్శించుకుని,టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించు కున్నారు.

## ప్రజల కొరకు పని చేసే నాయకునీ ఎన్నుకుందాం అభివృద్ధివైపు అడుగులేద్దాం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 31/01/26



బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు బలపరిచిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ 7.వవార్డు అభ్యర్థి బి.సరోజమ్మ పెద్దయ్యతో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, గత ప్రభుత్వం పది సంవత్సరాలు చేసినా అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ వార్డులలో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభకు ఘనమైన వేడుక మాంట్‌ఫోర్ట్ ఫియెస్టా

తెలంగాణ పత్రిక జనవరి 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం: స్థానిక గుట్టల బజార్ ఏరియా లోని మాంట్ ఫోర్ట్ హై స్కూల్లో విద్యా రంగానికి చిరస్థాయిగా నిలిచిన సంస్థ స్థాపకులు సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ 353వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ సేవలు, ఆయన విద్యా తత్వం , నైతిక విలువలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రసంగాలు , సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆయన ఆశయాలను ప్రతిబింబించారు. పాఠశాల యాజమాన్యం బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యతో పాటు విలువలను పెంపొందిం చడమే మాంట్ ఫోర్ట్ ముఖ్య లక్ష్యమని , ఆ ఆదర్శాలను కొనసాగించేందుకు మాంట్ ఫోర్ట్ స్కూల్ కట్టుబడి ఉందని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవ వేడుక, సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ జయంతి సర్వతోముఖాభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు , గీతాలు నిర్వహించబడాయి . విద్యా , క్రీడా , సహపాఠ్య కార్యకలాపాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం , మరియు మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు పూర్వ విద్యార్థులకు సన్మానం మరియు వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హౌస్‌కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందజేశారు. ఈ వేడుకల్లో బ్రదర్ జోష్, బ్రదర్ థామస్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్ మరియు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఆర్ జె సి కృష్ణ , అర్లప్ప , లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు: రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే డ్రామా

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత నీచమైన, ప్రతీకార రాజకీయ చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని సాధించి కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్‌కు ఈ విధంగా నోటీసులు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుళ్ళుబోతుతనానికి నిదర్శనం అని విమర్శించారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష డైరెక్షన్‌లోనే ఈ డ్రామా నడుస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నోటీసుల నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చిందని అన్నారు.ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని వేధింపులకు పాల్పడ్డా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.

## మున్సిపల్ పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 31 జనవరి



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరగబోయే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది . ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల లో ప్రిసైడింగ్ అధికారులు ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకొని పోలింగ్ నిర్వహణకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ , బ్యాలెట్ పేపర్లతో కూడిన ఇతర పోలింగ్ సామాగ్రిని సంబంధిత రిటర్నింగ్ అధికారి వద్ద సేకరించాలనీ ,చెక్ లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలన్నారు.జోనల్ అధికారి పోలీస్ ఎస్కార్ట్ తోపాటు సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి పోలింగ్ కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేసుకోవాలనీ,ఓటరు రహస్యంగా తన ఓటు నమోదు చేసే విధంగా గదిలో ఒక మూలన ఓటింగ్ కంపార్ట్మెంట్ను ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ రోజున ఉదయం 6:30 కు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీల్ చేసి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలనీ ,పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి తో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించడం జరుగుతుంది అని అన్నారు. ఓటర్లు తప్పనిసరిగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదించిన ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావాలి అన్నారు. ఓటరు గుర్తింపు నిర్ధారించుకున్న వెంటనే రెండవ పోలింగ్ అధికారి ఆ ఓటర్ యొక్క ఎడమచేతు చూపుడు వేలుకు చెరగని సిరాతో మార్క్ చేయాలనీ, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ పూర్తయిన వెంటనే పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీలు వేసీ బ్యాలెట్ బాక్స్ ను ఇతర పేపర్లన్నింటినీ సాధ్యమైనంత త్వరగా జోనల్ అధికారి ,పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనకు లోబడి ఎన్నికల సిబ్బంది పనిచేయాలన్నారు .ఎన్నికల మాస్టర్ శిక్షకులు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎన్నికల విధులు ప్రిసైడింగ్ అధికారి నింపవలసిన ఫారాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడితే మున్సిపల్ మాదే మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తగా కర్రె స్వామి నియామకం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 31:



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తగా కర్రె స్వామిని నియమించినట్లు పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 12 వార్డులకు పార్టీ అభ్యర్థులను నిలబెట్టామని తెలిపారు. అలాగే ఆశావాహులు కూడా నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. పార్టీ లైన్లు దాటకుండా క్రమశిక్షణతో పనిచేసే నాయకులకే భవిష్యత్ ఉంటుందని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాటగా తెలిపారు. పెబ్బేరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రెండున్నర ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మరోసారి చర్చించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధికి, అబద్ధాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా ఈ ఎన్నికలను ప్రజలు భావించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు గానీ, పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలకు గానీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఇంకా మూడు సంవత్సరాల గడువు ఉన్నప్పటికీ, పెబ్బేరు మండలంలో 40 నుంచి 50 శాతం పైగా టీఆర్ఎస్ సర్పంచులకు ప్రజలు మద్దతు పలికారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం పురోగతి దిశగా నడిచిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంపై ఆంధ్ర పెత్తనం మొదలైందని ఆరోపించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని, గత ప్రభుత్వం కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయలేకపోతున్నారని అన్నారు. ఇళ్ల నిర్మాణాలు, స్థలాల పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలకు ఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. అభివృద్ధి చేసే శక్తి, అనుభవం ఉన్న పార్టీకి ప్రజలు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు వనం రాములు, సమన్వయకర్త కర్రె స్వామి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ సాయినాథ్, జగన్నాథం నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, బాలస్వామి, వసంత్ రావు, ఎల్లారెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుకాదేవి (యెల్లమ్మ) జాతర 50వ వార్షిక మహోత్సవము

- ఏడు అంతస్తుల బోనము, ఏరుకల బుట్టి కార్యక్రమం

భిక్కనూరు జనవరి 31 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

శ్రీ రేణుకాదేవి (యెల్లమ్మ) 50 వ వార్షికోత్సవము సిద్ధియోగము ఫిబ్రవరి 01 నుండి ఫిబ్రవరి 04 వరకు జరుగు జాతరకు (ఉత్సవాలు) అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలతో ముస్తాబైనది ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాఘ పౌర్ణమితో మొదలుకొని ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. మొదటగా1976 సంవత్సరంలో మొదటిసారిగా ప్రారంభమైన అమ్మవారు ఉత్సవాలు, ప్రతి ఏటా గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి కళ్యాణం శ్రీ రేణుకా జమదగ్ని కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, మాఘ,మ ఆదివారం తేదీ:01;02;2026 తో ప్రారంభమై తేదీ:04,02,2026 బుధవారం రోజుతో తీర్థప్రసాదాలతో జాతర ముగింపు జరుగుతుంది, కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలిచిన తల్లి రేణుకా దేవి భిక్కనూరు ప్రాంతంతో పాటు వివిధ జిల్లాల నుండి పెద్ద ఏత్తున భక్తులు ఉత్సవాలకు వచ్చి అమ్మవారికి మొక్కలు చెల్లించి, అమ్మ దయతో ప్రతి ఏటా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు, ముఖ్యంగా అమ్మవారి వారం మంగళవారం రోజున అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో భక్తులు పట్నాలు వేసి ఒగ్గు వాళ్లతో అమ్మవారి మెప్పించి మొక్కులు చెల్లించి ఆనందంతో పండగ కార్యక్రమాలు నిర్వహిస్తారు. గౌడ సంగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి అమ్మవారికి పెద్ద పండగ (ఏడు అంతస్తుల బోనము తో) పండగ కార్యక్రమం నిర్వహిస్తూ ఇప్పటికి పెద్ద పండగ 10 వ ఏడు అంతస్తుల బోనంతో సిద్ధియోగము 50వ వా వార్షికోత్సవముకు భక్తులకు అనేక సౌకర్యాలతో ఏర్పాట్లకు ముస్తాబైనది, భిక్కనూరు కమాన్ ప్రాంతం నుండి శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే మార్గమధ్యలో ఉన్న (మాలే) అమ్మవారి దేవాలయం కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తూ సత్యంగా నిలిచిన తల్లి రేణుకాదేవి, భక్తులకు సత్యమే వెలిసిన అమ్మవారుగా కొలుస్తారు.



# యూనివర్సిటీ కాలేజీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)31/01/26

ఈరోజు గద్వాల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో PDSU జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పై కపట ప్రేమచూపుతూ పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షాలాగా మిగిలిందన్నారు. విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రతిసారి బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు విద్యారంగానికి అతి తక్కువ శాతం నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేయడం వలన విద్యార్థులు నష్టపోతున్నారు అని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పాలనా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం మరియు స్కాలర్షిప్ ఫిజ్ రియంబర్స్ మెంటు బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం వలన ప్రభుత్వానికి విద్య రంగం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమైతుంది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ విద్యారంగం పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి. ఇది విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని మండిపడ్డారు. విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి అంగట్లో సరుకుగా విద్యను మార్చుతున్నారు అన్నారు. అదే తరహాలో విద్యకు మత తత్వలను జోడించే జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలని UGC నూతన ముసాయిదా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని విద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో PDSUరవి, రమేష్, స్వరాజ్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకు ఉత్సాహంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తొర్రూర్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మంత్రి పొంగులేటి పర్యటిస్తూ స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**16 వార్డుల్లోనూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యం**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబంలాంటిది. ప్రతి కార్యకర్త కూడా ఆ కుటుంబ సభ్యుడే. అందరం కలిసికట్టుగా పనిచేస్తే 16 వార్డులకు 16 వార్డులూ మనమే గెలుస్తాం" అని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ బలం అని పేర్కొన్న మంత్రి, ప్రజాసమస్యల పరిష్కారంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు గుర్తించారని చెప్పారు.

**కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**


మంత్రి ఇంటింటి ప్రచారంలో పాల్గొనడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వ విధానాలను వివరించారు. మహిళలు, యువత, వృద్ధులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు.



**ప్రజల నుంచి సానుకూల స్పందన**

ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన పేద వర్గాలకు ప్రస్తుత ప్రభుత్వం అండగా నిలుస్తోందని పలువురు ప్రజలు అభిప్రాయపడ్డారు. మొత్తంగా తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకు మరింత ఊపందుకుంటుండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అగ్రంపాడ్ జాతరలో అమ్మవార్లను చల్లా దంపతుల దర్శనం






- భక్తిశ్రద్ధలతో సమ్మక్కసారలమ్మల కొలుస్తున్న భక్తులు

ఆత్మకూరు జనవరి, 31, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం అగ్రంపాడ్‌లో వైభవంగా కొనసాగుతున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మహా జాతర సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. వనదేవతలైన సమ్మక్కసారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ "నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవార్లు దీవించాలని కోరుకున్నాను" అని తెలిపారు. మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంపాడ్ జాతరలో అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల సందడి, పూజారుల మంత్రోచ్ఛారణలు, పూనకాలతో జాతర వాతావరణం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. చల్లా దంపతులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చల్లా ధర్మారెడ్డి కి సంఘీభావం తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులతో అగ్రంపాడ్ ప్రాంతం కిటకిటలాడింది. సంప్రదాయం, భక్తి, ప్రజాసేవల సమ్మేళనంగా సాగుతున్న సమ్మక్కసారలమ్మ మహా జాతర మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

# బోధన్ ఏఐఎంఐఎం నామినేషన్ రిజెక్ట్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. జనవరి 31..



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఏఐఎంఐఎం పార్టీ టౌన్ ప్రెసిడెంట్. మీర్ అసలీ నామినేషన్ ఫారంను అధికారులు తిరస్కరించడంతో ఆందోళన ఉద్రిక్త నెలకొంది ఈ విషయం తెలియగానే ఎమ్మెల్సీ మిర్జా రహమద్ బేక్ తన అనుచరులతో కలిసి బోధన పట్టణానికి వచ్చి బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని అధికారులను నిలదీశారు. మునిసిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్లే అన్ని పత్రాలు ఉన్నప్పటికీ నామినేషన్ రిజెక్ట్ అయిందని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మజిలీస్ నేతలు డిమాండ్ చేశారు దీనిపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ వికాస్ మహా పూర్తి విచారణ జరిపి త్వరలోనే నామినేషన్ అంగీకరిస్తామని హామీ ఇచ్చారు నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమణిగింది ఇది బోధన్ మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన సంఘటన.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

- ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కామారెడ్డి , జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని కామారెడ్డి ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అయితే, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం ఉండదని , ప్రజలు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 2వ తేదీన కలెక్టరేట్ లోని 25 వ రూమ్ నెంబర్ లో దరఖాస్తులను సమర్పించవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఇంచార్జీ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

- సర్పంచ్ చొరవతో సింగిల్ ఫేజ్ బుడ్డి ఏర్పాటు



ఇల్లంతకుంట జనవరి 31 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామంలో లో వోల్టేజ్ కారణంగా విద్యుత్ సమస్య ఏర్పడుతుందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ వెంటనే స్పందించి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి సహకారంతో సెస్ అధికారుల పర్యవేక్షణలో సింగిల్ ఫేజ్ బుడ్డిను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సెస్ ఏఈ నగేష్ , లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేశం కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో మరో నాలుగు సింగిల్ ఫేజ్ బుడ్డి మంజూరు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా సాగిన ఎంపీడీఓ ఆత్మీయ వీడ్కోలు సమావేశం..



వీణవంక ప్రతినిధి, జనవరి 31( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల ఎంపీడీవో మేరుగు శ్రీధర్ ఆత్మీయ వీడుకోలు సమావేశం శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిలు గా జిల్లా పంచాయతీ ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్డీఓ మహేశ్వర్ హాజరయ్యారు. తహసిల్దార్ రాజమల్లు, ఎంఈఓ శోభారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ సునీత, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, వివిధ మండలాల అధికారులు, బంధువులు, కుటుంబ సభ్యులు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది,తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, మండలంలోని అధికారులు, జిపి కార్యదర్శులు, సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, అభిమానులు జ్ఞాపికలను అందజేస్తూ, పూలమాల వేస్తూ, ఎంపీడీవో దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆసుపత్రి ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందజేత.

పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 31



పోతంగల్ మండల కేంద్రానికి చెందిన నవీన్ దంపతులకు ఒక్క నెల క్రితం బాబు జన్మనిచ్చాడు. బాబుకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స పొందుతున్న బాబు కుటుంబ పరిస్థితి ఆర్థికంగా ఇబ్బంది ఉండడంతో బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ కు ఫోన్ ద్వారా సమస్యను తెలిపారు.ఆయన వాట్సాప్ స్టేటస్ లో వారి సమస్య వివరాలను పెట్టుకోవడంతో ఆయన మిత్రులు యువకులు వెంటనే స్పందించి 24 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఆయనకు అందించడం జరిగింది. ఆ రూపాయలను నవీన్ కుటుంబ సభ్యులకు వారి బాబు చికిత్స నిమిత్తం అందజేశారు. ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎల్లవేళల రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుధాం నవీన్ గ్రామ యువకులు వారి కుటుంబ సభ్యులు గ్రామ యువకులు . పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఘనంగా సన్మాన సభ.



తెలంగాణ దినపత్రిక జనవరి 31: సాలూర మండలం:

సాలూరు మండల సహకార పరపతి సంఘ సెక్రటరీగా 42 ఏళ్ల పాటు విశేష సేవలందించిన బస్వంత్ రావు శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సాలూరులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విరమణ సభ అత్యంత ఘనంగా జరిగింది.స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రైతులు బస్వంత్ రావును గజమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 42 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో సహకార సంఘం అభివృద్ధికి చేసిన కృషిని, ఉద్యోగ రీత్యా ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. దశాబ్దాల పాటు రైతులకు, సంఘానికి అండగా నిలిచిన బసవేశ్వర రావు సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాలూరు గ్రామ సర్పంచ్ సుఖం లావణ్య రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలశంకర్,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, సహకార సంఘాల ఉద్యోగ బృందం మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన వెంకంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర




డోర్నకల్,జనవరి 31 (తెలంగాణ పత్రిక)

మరిపెడ మండలంలోని వెంకంపాడు గ్రామపంచాయతీ బాదావత్ తండాలో గత మూడు రోజుల నుండి సమ్మక్క సారలమ్మల జాతర ఎంతో వైభవంగా కొనసాగుతుంది. దీంతో శనివారం జాతర చివరి రోజు కావడంతో మండల కేంద్రమైన మరిపెడతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి కాకుండా పక్క జిల్లా సూర్యాపేట, ఖమ్మం నుండి భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క సారలమ్మలను బెల్లం , కోళ్లు, మేకలతో దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా సమ్మక్క- సారలమ్మలకు దేవాదాయ స్థాప కులు పూజారి శ్రీను స్వామి ప్రత్యేక పూజలను చేశారు.భక్తులు కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారం సమ్మక్క- సారలమ్మలని భక్తుల నమ్మకం. అదేవిధంగా వెంకంపాడు సర్పంచ్ ఉప్పల సోమన్న, గ్రామస్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సమ్మక్క -సారలమ్మ తిరిగి వనంలోకి ప్రవేశం వెళ్లారు.

## భూతగాదాలలో వ్యక్తి పై పెట్టిన కేసు కొట్టివేత

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జనవరి 31

భూ తగాదాల కేసులో ఓ వ్యక్తిపై కొందరు పెట్టిన హత్యాయత్నం కేసు లో సరైన సాక్షాలు లేవని వనపర్తి సబ్ కోర్ట్ జడ్జి నేడు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే 2021 అక్టోబర్ ఐదు లో ఆత్మకూరు పట్టణంలోని కొందరు వ్యక్తులు అదే పట్టణానికి చెందిన ఎద్దుల అరుణ్ రెడ్డి పై హత్యాయత్నం కేసును మోపారు. భూతగాదా డబ్బులకు ఆశపడి కొత్తపల్లి పీజీ పై నుంచి తోసి చంపాలని చూశారని అరుణ్ రెడ్డి అనే వ్యక్తి పై కేసు పెట్టగా శనివారం జడ్జి విచారించారు. ఎస్సీ 28 ఆఫ్ 2023 కేసులో వాదోపవాలు జరగగా సరైన సాక్షాదారాలు లేవని తప్పుడు కేసు అని కొట్టివేయడంతో బాధితుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసును వాదించిన న్యాయవాది అక్కల నారాయణ గౌడు వాదించి తమకు న్యాయం చేశారని బాధితుడు తెలిపారు.

# పెబ్బేరులో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా 31:



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమన్వయ కార్యకర్త మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత, కోట్లాది మంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుతంత్రాలు సాగిస్తోందని తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని వ్యాఖ్యానించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపిన చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లే ప్రయత్నాలు సూర్యునిపై ఉమ్మివేయడమేనన్నారు. పరిపాలనలో వైఫల్యాలతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందుకు ఎస్ఐటీ పేరుతో నోటీసులు జారీ చేయడం చౌకబారు రాజకీయాలకు పరాకాష్టగా అభివర్ణించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో సాగుతున్న రాజకీయ వేధింపులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయకర్త కర్రె స్వామి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు దిలీప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జగన్నాదం నాయుడు, విశ్వరూపం శంకర్ నాయుడు, రాజశేఖర్, వడ్డె రమేష్, శంబు రాము, బస్వరాజ్ గౌడ్, మధు గౌడ్, మొగిలయ్య, శేఖర్ గౌడ్, మంద రాము, మర్రికుంత సీను, సాయి రెడ్డి, మహేష్, మన్యం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి గడ్డ పై బీజేపీ జెండా ఎగరాలి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

కామారెడ్డి ,జనవరి 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వచ్చే నెలలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ జెండా ఎగరాలని చైర్మన్ కౌన్సిలర్లు బిజెపి సంబంధించిన అభ్యర్థులే గెలిపించుటకు నాయకులు కార్యకర్తల మందిరం చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి కార్యకర్తల సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను అధికంగా గెలిపించి చైర్మన్ సైతం బిజెపి వారిని గెలిపించుటకు మనమందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అవినీతి జరగకుండా ఒక బీజేపీ పార్టీ చూస్తుందని ఇదే నినాదంతో అభ్యర్థులు ముందుకెళ్లాలని టికెట్లు రాని నాయకులు నిరాశ చెందకుండా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడితే ముందు ముందు జరగబోయే ఎన్నికలలో మళ్ళీ అవకాశం కల్పించే వీలుంటు ఒదని ఇందుకోసం పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం అందరం కృషి చేయాలని ఆయన సూచించారు ఈ సమావేశంలో ఆయా మండలాల బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన జాతర అమ్మవార్లు జనంలోనుంచి వనంలోకి నిండు జాతరగా అగ్రంపాడు పరవశించిన వనదేవతల ప్రాంగణం

ఆత్మకూరు: జనవరి 31, (తెలంగాణ పత్రిక)

మినీ మేడారంగా ఖ్యాతిగాంచిన అగ్రంపాడు శ్రీ సమ్మక్కసారలమ్మ మహా జాతర భక్తజన సంద్రంగా మారింది. మూడు రోజుల పాటు అగ్రంపాడు అరణ్య ప్రాంతం జనజాతరతో మార్మోగింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి వచ్చిన లక్షలాది భక్తులు వనదేవతలైన శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వన ప్రవేశంతో ప్రారంభమైన జాతరలో అమ్మవార్లు గద్దెలపై కొలువుతీరడంతో భక్తుల హృదయాలు ఆనందోత్సాహాలతో నిండిపోయాయి. సమ్మక్క రాకతో భక్తుల్లో శివసత్తులు పూనకాలు చెలరేగగా, సారలమ్మ దర్శనంతో జాతర శిఖరస్థాయికి చేరింది. కొంగు బంగారంగా భావించే బంగారం, బియ్యం, కోడె మొక్కులు సమర్పిస్తూ భక్తులు అమ్మవార్లకు తమ భక్తిని చాటుకున్నారు.

**భక్తుల సంద్రం భద్రతకు పటిష్ట ఏర్పాట్లు**

జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించారు.

**వైద్య సేవలు ప్రశంసనీయం**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలు, మొబైల్ మెడికల్ యూనిట్లు భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించాయి. చిన్నపాటి గాయాలు, అలసట, జ్వర లక్షణాలతో వచ్చిన భక్తులకు ఉచితంగా చికిత్స అందించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. జిల్లా వైద్యాధికారుల సమన్వయంతో వైద్య సిబ్బంది చేసిన సేవలు భక్తుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి.

**అన్నదానం సేవా కార్యక్రమాలు**

పలువురు దాతలు, సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా భోజనం చేసి అమ్మవార్ల



దర్శనానికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు.

**వనంలోకి అమ్మవార్ల పయనం**

భక్తుల గోరంత ప్రేమాభిమానాల మధ్య జాతర ముగింపు ఘట్టానికి చేరుకుంది. ప్రత్యేక పూజల అనంతరం శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులు తిరిగి వన ప్రవేశం చేయగా, “జై సమ్మక్కడ జై సారలమ్మ” నినాదాలతో అగ్రంపాడు అరణ్యం మార్మోగింది. భక్తుల కన్నీటి వీడ్కోలుతో అమ్మవార్లు జనంలో నుంచి వనంలోకి ప్రయాణించగా, మరో జాతర వరకు తిరిగి రావాలనే ఆకాంక్షతో భక్తులు స్వస్థలాలకు చేరుకున్నారు.

# నేడు అశ్వరావుపేట నర్లపాటి దివాకర్ స్వగృహానికి టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్

- గద్దల రమేష్ రాక.

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 31, తెలంగాణ పత్రిక.



నేడు అశ్వరావుపేట నియోజకవర్గం పేరాయిగూడానికి చెందిన నార్లపాటి దివాకర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకోనున్న కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ ఈ మేరకై గద్దల రమేష్ మాట్లాడుతూ పేరాయిగూడెం లోని 22వ వార్డు మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నార్లపాటి దివాకరతో పాటు 22వ వార్డులో గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటి గడపగడపకు ప్రచారంలో పాల్గొని ఈ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించనున్నారు అని గద్దల రమేష్ తెలిపారు.

## ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో ‘వింగ్స్ ఇండియా2026’లో పెబ్బేరు యువకుడికి అరుదైన గౌరవం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 31:



ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షోగా పేరుగాంచిన ‘వింగ్స్ ఇండియా2026’ కార్యక్రమం హైదరాబాద్ లోని బేగంపేట్ ఎయిర్‌పోర్టులో వైభవంగా జరుగుతోంది. గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ అంతర్జాతీయ ఎయిర్ షోలో పెబ్బేరు పట్టణానికి చెందిన షోయాబ్ వ్యాఖ్యాతగా తన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ ప్రతిష్ఠాత్మక ఎయిర్ షోలో ఎయిర్‌ప్లేన్ బిజినెస్ ఎక్స్‌పో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఎక్స్‌పోకు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వేలాది మంది బిజినెస్ డెలిగేట్లు హాజరయ్యారు. విమానయాన రంగంలో జరుగుతున్న సరికొత్త అభివృద్ధులు, పెట్టుబడుల అవకాశాల పై ఈ కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ మహత్తర వేదిక పై వ్యాఖ్యాతగా షోయాబ్ తనదైన శైలిలో కార్యక్రమాన్ని నడిపిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన వ్యాఖ్యానంతో ‘వింగ్స్ ఇండియా 2026’ ఎయిర్ షో మరింత ఉత్సాహంగా సాగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎయిర్ షో ద్వారా ప్రపంచ దేశాల దృష్టి హైదరాబాద్‌పై పడేలా చేయడంలో షోయాబ్ వంటి యువత పాత్ర గర్వకారణంగా మారింది. అంతర్జాతీయ స్థాయి ఎయిర్ షోలో పెబ్బేరు వాసి అయిన షోయాబ్‌కు అవకాశం రావడం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.